టీడీపీ నేత నానీకి తప్పిన ప్రమాదం

చంద్రగిరి, మార్చి 23: చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రయాణిస్తున్న కారును గుంటూరు సమీపంలో వెనుక నుంచి ఓ టిప్పర్ ఢీకొంది. శనివారం విజయవాడలో జరిగే టీడీపీ సమావేశానికి నాని వెళుతుండగా జరిగిన ఈ ప్రమాదంలో కారు పాక్షికంగా దెబ్బతింది.కారులో ఉన్న తమకేం జరగలేదని నానీ తెలిపారు.ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారని తెలిసి టీడీపీ బీసీసెల్ ఉపాధ్యక్షుడు సుబ్బుయాదవ్ ఆధ్వర్యంలో మంగళంలోని సప్తగిరికాలనీ టీడీపీ నాయకులు శివాలయంలో 51 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.రామ్మూర్తి యాదవ్, అల్లాబాషా, హరికృష్ణ, గోపాల్‌యాదవ్, చెరుకూరి కిషోర్, నందిమంగళం గోపి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు బీఎస్పీ నేతలపై చోరీ కేసు

నాగలాపురం, మార్చి 23: సత్యవేడు నియోజకవర్గానికి చెందిన ఏడుగురు బీఎస్పీ నేతలపై పోలీసులు చోరీ కేసు నమోదు చేశారు.ఎస్‌ఐ ఓబయ్య కథనం మేరకు.. సత్యవేడు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ధనంజయన్ ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సుబ్బానాయుడు కండ్రిగలోని రీచ్ వద్ద ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ నేపథ్యంలో రీచ్ ప్రతినిధులకు, బీఎస్పీ నేతలకు మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ సందర్భంగా బీఎస్పీ నేతలు రీచ్ సిబ్బంది వద్ద నగదు ఉన్న సంచిని లాక్కొని, తిరిగి ఇచ్చారని.. అయితే అందులో నుంచి రూ.2,15,400 చోరీ చేశారంటూ రీచ్ ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బీఎస్పీ నేతలు పృథ్వీరాజు, వనరాజు, విద్యాసాగర్, అదిశయ రాజ్, చిన్న, వేలాంగన్నిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (ఆదివారం) : సా. 6.27
సహరి (సోమవారం) : ఉ. 4.55

ఏమి ఎండలు సామీ!

నా వల్ల గాదు సామీ...


ఎండకు సొమ్మసిల్లి పడుకున్న పులి


ఈ చారెడు నీళ్లయినా మిగలతాయో లేదో
అడుగంటిన మడుగులో బాతులు


నీళ్లల్లో హాయ్.. హాయ్..!
నీటి పంపుతో ఆటలాడుతున్న తెల్లపులి

హమ్మయ్య!


నీటి తుంపర్లకింద తడుస్తున్న చిరుత


ఎంత గజరాజైనా...
నీటిమడుగులో ఒళ్లు తడుపుకుంటున్న ఏనుగులు

కొమ్ములు ఎండి బోడువై నీడ కరువై...


నడిఎండ వేళ జింకల అవస్థలు

వేసవి వేడిసెగల తాపంతో తిరుపతి జూపార్క్ లోని జంతుజాలం హడలిపోతోంది. అడవిలో అయితే నీడనూ, నీటి జాడలనూ వెతుక్కుంటూ వెళ్లిపోతాయి. జూలో వీటి సంరక్షణకు సిబ్బంది శ్రమిస్తున్నారు.జూపార్కులో సింహాలు 14, తెల్ల పులులు 10, బెంగాల్ టైగర్స్ 6, చిరుతలు 5, జాగ్వర్స్ 2, ఏనుగులు 5 ఉన్నాయి. నిరంతరం నీటితో వాటి ఆవాసాలను తడుపుతున్నారు.పులులు, చిరుతలు, జాగ్వర్‌లుండే ఎన్‌క్లోజర్ల మీద పచ్చ తివాచీలు కప్పి వేడిని తగ్గిస్తున్నారు. పులులున్న నైట్ హౌస్ లోపల వట్టివేర్ల చాపలు వేలాడదీసి, కూలర్లను ఏర్పాటు చేశారు. పక్షుల ఎన్‌క్లోజర్ల మీద నీటిని పిచికారీ చేస్తున్నారు. వీటి చుట్టూ పచ్చతెరలు కట్టి తడుపుతున్నారు. ఇక జింకలు, నీటి ఏనుగు, తాబేళ్లు, బాతులు, కొంగలు, అడవి పందులు, అడవి దున్నలు, హైనాలు, రేసుకుక్కలుండే తావుల్లో నీటి గుంతలు ఏర్పాటు చేశారు. కళ్యాణిడ్యాం నీటితో పాటూ 10బోర్లు నిరంతరం నీటిని అందిస్తున్నాయి. మొత్తానికి వనాలకు దూరమైన ఈ జీవుల ప్రాణాలను కాపాడడానికి వేసవిలో జూపార్క్ సిబ్బంది ఒక యుద్ధమే చేస్తారు.

- మంగళం

మహిళలకు మేలు టీడీపీతోనే సాధ్యం


మహిళా శ్రామికశక్తి కార్యక్రమంలో మాట్లాడుతున్న భువనేశ్వరి

రాష్ట్రంలో మహిళలకు జరిగిన ఏ మేలైనా టీడీపీ ప్రభుత్వంలోనే జరిగిందని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిఅన్నారు.నిజం గెలవాలి కార్యక్రమ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం చిల్లకూరులో శ్రామిక మహిళలతో ఆమె ముఖాముఖి మాట్లాడారు.అరాచకపాలన సాగిస్తున్న వైసీపీని గద్దెదించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆమెకు పలువురు మహిళలు తమ కష్టాలను చెప్పుకోవడంతో పాటు డిమాండ్లనూ విన్పించారు.

- గూడూరు/చిల్లకూరు

డబ్బులిస్తున్నా ఖర్చులు పెంచేశారు



టీడీపీ పాలనలో ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువగా ఉండేది. వైసీపీ పాలనలో డబ్బులు ఇస్తున్నామని చెబుతున్నారు కానీ అన్ని ధరలూ పెంచేశారు. రొయ్యల పరిశ్రమలో రోజుకు రూ. 250 మాత్రమే ఇస్తున్నారు. జీతం పెంచమంటే కరెంటు బిల్లులు పెరిగాయి, కుదరదంటున్నారు. టీడీపీ హయాంలో ఇంటర్ వరకు నా కూతురు రూపాయి ఖర్చు లేకుండా చదివింది. వైసీపీ ప్రభుత్వం రాగానే నర్సింగ్ చదివేందుకు ఖర్చుపెట్టుకోవాల్సి వచ్చింది.చేతికందిన ఆ కూతురు కూడా అనారోగ్యంతో చనిపోవడంతో ఆదుకునేవారే కరువయ్యారు.

- రమాదేవి, ఓడూరు, చిల్లకూరు మండలం

బీమా పథకం లేక ఇబ్బందులు



నా భర్త నాలుగేళ్ల క్రితం వున్నట్టుండి ప్రమాదంలో చనిపోయారు. గతంలో చంద్రన్న బీమా పథకం ద్వారా ఆర్థికసాయం చేసి ఆదుకునేవారు.ఆ పథకాన్నే ఎత్తేసిన వైసీపీ ప్రభుత్వం ఎలాంటి సాయం అందించలేదు.టీడీపీ అధికారంలోకి వస్తేనే మాలాంటి వారికి న్యాయం జరుగుతుంది.

- షాబీరా, మాళవ్యానగర్, గూడూరు

హెల్త్ గుర్తింపుకార్డులు అందజేయాలి



సిలికా మైనింగ్‌లో ఇసుక పనులతో జీవిస్తున్నాం. టీడీపీ పాలనలో మైనింగ్ పనులు పుష్కలంగా ఉండేవి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మైనింగ్ అంతా చెన్నై వారికి వ్వడంతో యంత్రాల ద్వారా పనులు చేయడంతో పనులు తగ్గిపోయాయి. ఇసుక కడుపులోకి చేరడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.టీడీపీ ప్రభుత్వ హయాంలో హెల్త్‌కార్డుల ద్వారా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలందేవి. ప్రస్తుతం మైనింగ్‌కు వెళ్లే రోడ్లు కూడా సరిగా లేకపోవడంతో ప్రాణాలకు తెగించి ప్రయాణాలు చేయాల్సివస్తోంది.

- రాజ్యలక్ష్మి, కలవకొండ, చిల్లకూరు మండలం

ఉపాధి పనులు 200 రోజులకు పెంచాలి



మూడు సంవత్సరాల క్రితం నా భర్త చనిపోయారు. ముగ్గురు ఆడపిల్లలను పెంచేందుకు ఉపాధి హామీ పనులకు వెళ్తున్నా.ఆ పనులు కూడా 100 రోజులు మాత్రమే కల్పిస్తున్నారు. 200 రోజులకు పనులను పెంచి మా జీవనోపాధిని మెరుగుపరచాలి.

- మణెమ్మ, తిప్పగుంటపాళెం, చిల్లకూరు మండలం

కలలకు రెక్కలు బాగుంది



మా నాన్న చనిపోవడంతో చదువు భారంగా మారింది. ప్రస్తుతం డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నా. పై చదువులకు వెళ్లాలనుకుంటున్న సమయంలో టీడీపీ కలలకు రెక్కలు కార్యక్రమాన్ని ప్రకటించడం ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమాన్ని అందరికీ అమలుపరిస్తే బాగుంటుంది.

-శ్రావణి, చెన్నూరు, గూడూరు మండలం

అధైర్యపడొద్దు... అండగా ఉంటాం

వాకాడు, మార్చి 23: వాకాడు మండలం తిరుమూరు గ్రామంలో మరణించిన టీడీపీ కార్యకర్త పిడుగు వెంకటస్వామి కుటుంబాన్ని నారా భువనేశ్వరి శనివారం పరామర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు కావడాన్ని జీర్ణించుకోలేక గతేడాది సెప్టెంబరు 14న వెంకటస్వామి (55) తీవ్ర ఆవేదనతో గుండెపోటుకు గురై మృతి చెందారు. వెంకటస్వామి ఇంటికి వెళ్ళిన భువనేశ్వరి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తమ అభిమాన నేత చంద్రబాబు సతీమణి తమ ఇంట కాలుపెట్టడంతో భావోద్వేగానికి లోనైన కుటుంబీకులు భోరుమని విలపించారు. వారిని ఓదార్చిన భువనేశ్వరి ఆ కుటుంబానికి అండగా వుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో మాట్లాడారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, టీడీపీ అండగా వుంటుందని ధైర్యం చెప్పారు. ఐదేళ్ళుగా పార్టీ నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇపుడు అవన్నీ తీరే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా రానున్న ఎన్నికలు చాలా కీలకమైనవన్నారు. ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్, నెలవల సుబ్రహ్మణ్యం,కొండేపాటి గంగాప్రసాద్, పాశిం సంధ్యారాణి, తానంకి నానాజి, రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.


వెంకటస్వామి కుటుంబసభ్యులకు పరామర్శ


వెంకటస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భువనేశ్వరి

ఇసుక అక్రమ రవాణాను పట్టించుకోరా?

● రిలే దీక్షకు దిగిన మూడు గ్రామాల రైతులు

ఏర్పేడు, మార్చి 23: ఏర్పేడు మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్న కలెక్టర్, ఎస్పీ కూడా పట్టించుకోవడం లేదని గోవిందవరం, మునగలపాళెం, వికృతమాల రైతులు శనివారం రిలే నిరాహార దీక్షకు దిగారు. వారు మాట్లాడుతూ.. తమ గ్రామాల సరిహద్దులో ఉన్న స్వర్ణముఖి నది ప్రాంతం నుంచి ఇసుకను రాత్రి వేళల్లో ఒడ్డుకు చేర్చి, పగటి పూట టిప్పర్లతో చెన్నై ప్రాంతానికి తరలిస్తున్నారని చెప్పారు. రోజుకు 30 నుంచి 50 టిప్పర్ల ఇసుక చెన్నైకి తరలిపోతోందన్నారు. ఒక్కో టిప్పర్‌కు రూ.60వేల నుంచి రూ.70వేల వరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. దీనిపై పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. 25రోజుల కిందట కలెక్టర్ లక్ష్మీశకు, పూర్వపు ఎస్పీ మలికా గర్గ్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. వారు కూడా పట్టించుకోక పోవడంతో గోవిందవరం, మునగలపాళెం గ్రామాల వద్ద స్వర్ణముఖి నది ఒడ్డున టెంటు వేసుకుని శాంతియుతంగా రిలే దీక్షకు దిగామని చెప్పుకొచ్చారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టే వరకు దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు పేరం చిరంజీవులునాయుడు మాట్లాడుతూ.. స్వర్ణముఖి నది ప్రాంతంలో ఇసుకను తోడేయడం వల్ల సమీపంలో ఉన్న రైతుల బోర్లు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని చెప్పారు. ఇలాగే తవ్వుతూ పోతే భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు.


స్వర్ణముఖి నది ఒడ్డున రైతుల రిలే దీక్ష

విధుల నుంచి విద్యుత్ ఈఈ తొలగింపు

తిరుపతి సెంట్రల్, మార్చి 23: ఎస్పీడీసీఎల్ మదనపల్లె ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్‌ను శనివారం విధుల నుంచి తొలగించారు. 2014లో ఆయన విజయవాడ సర్కిల్లో విధులు నిర్వహిస్తుండగా ఏసీబీ దాడులు నిర్వహించింది. అక్రమార్జనకు పాల్పడినట్లు గుర్తించి అరెస్టు చేసింది. ఆ కేసులో ఇటీవల తుదితీర్పు వెలువరించారు.దీంతో ఎస్పీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు ఆయన్ను విధుల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. 33 ఏళ్ల క్రితం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సబ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన యుగంధర్ గతేడాది పదోన్నతిపై ఈఈగా మదనపల్లె డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఏసీబీ కోర్టు ఉత్తర్వులు, ప్రభుత్వ విచారణ అనంతరం విధుల నుంచి తొలగించారు.

కన్నులపండువగా తెప్పోత్సవం

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో నిర్వహిస్తున్న శ్రీవారి తెప్పోత్సవాల్లో శనివారం రాత్రి తెప్పపై శ్రీవారి పుష్కరిణిలో విహరించిన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని దర్శించుకుని భక్తులు తన్మయులయ్యారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను మాడ వీధుల్లో ఊరేగించి పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు.విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన తెప్పపై రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఉత్సవమూర్తులు ఆశీనులై పుష్కరిణిలో ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. మంగళ వాయిద్యాలు, వేదపండితుల వేదపారాయణం, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారుల సంకీర్తనల మధ్య తెప్పోత్సవం కన్నుల పండువగా జరిగింది. టీటీడీ ఈవో ధర్మారెడ్డి, డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు. చివరిరోజైన ఆదివారం శ్రీవారు ఏడుచుట్లు తెప్పపై విహరించనున్నారు.



చంద్రగిరి

బంగారు తిరుచ్చిపై కల్యాణ వెంకన్న విహారం



చంద్రగిరి, మార్చి 23: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు వెంకటస్వామి, మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

ఆర్య వర్క్, ఫాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచిత శిక్షణ

చంద్రగిరి, మార్చి 23: చంద్రగిరి ద్వారకానగర్‌లోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఏప్రిల్ 1 నుంచి నుంచి 30 రోజుల పాటు మహిళలకు ఆర్య వర్క్, ఫాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ సురేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7989680587, 9494951289, 630171672 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి

పాకాల, మార్చి 23: ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశ కోరారు.గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రీపోల్ జరిగిన పాకాల మండలం పులివర్తి వారి పల్లెలోని పోలింగ్ కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈసారి ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఈఆర్వోను, ఏఈఆర్వోలను, సెక్టోరల్ అధికారులను, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు.కె.వడ్డెపల్లె పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఆర్డీవో నిషాంత్‌రెడ్డి, తహసీల్దార్ వాణిశ్రీ, ఎంపీడీవో నాగేంద్రబాబు, సీఐ రాజగోపాల్, డీటీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పులివర్తివారిపల్లె పోలింగ్ స్టేషన్‌లో ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

అమ్మవారి ఆలయం ముందు

చలువ పందిరి ఏర్పాటు చేయరూ..!

● భానుడి భగభగలతో ఇబ్బంది పడుతున్న భక్తులు

తిరుచానూరు, మార్చి 23: వేసవి వచ్చిందంటే తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయం ముందు చలువపందిరి (భారీ ఇనుప షెడ్)ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటు చేస్తారు. ఈసారి అటువంటి ఏర్పాటు చేయక పోవడంతో భానుడి భగభగలకు భక్తులు ఇబ్బంది పడుతున్నారు. దర్శనానంతరం ఆలయం మహద్వారం నుంచి వెలుపలకు రాగానే ఎండ వేడిమికి రెండు నిమిషాలు కూడా నిల్చొనే పరిస్థితి లేదు. మరోవైపు సర్వదర్శనానికి క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు ఆలయం వెలుపలకు వచ్చాక కాసేపు సేదతీరాలన్నా చలువ పందిరి లేకపోవడంతో ఉసూరుమంటూ వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా టీటీడీ అధికారులు చలువపందిరి ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.



4న కల్యాణ వెంకన్న పుష్పయాగం

చంద్రగిరి, మార్చి 23: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన పుష్పయాగం జరగనుంది.ఈ సందర్భంగా ఏప్రిల్ 3న సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు.4న ఉదయం 10 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పుష్పయాగం చేపడతారు. పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 3న అష్టోత్తర శత కలశాభిషేకం, 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవ సేవలను టీటీడీ రద్దు చేసింది.

క్షయను అంతం చేద్దాం

రామచంద్రాపురం, మార్చి 23: క్షయను అంతం చేద్దామని సెవెన్‌హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్‌బాబు పిలుపునిచ్చారు. వెంకట్రామాపురం సమీపంలోని సెవెల్‌హిల్స్ ఫార్మసీ కళాశాల, హర్షిత ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో క్షయవ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వెంకట్రామాపురం, వడ్డేపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రోగ్రామ్ కన్వీనర్ జి.సతీష్‌కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

■ మేమంతా సిద్ధం!



ఏప్రిల్ 3, 4 తేదీల్లో

జగన్ సభలు

తిరుపతి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): వచ్చే నెల 3, 4 తేదీల్లో మేమంతా సిద్ధం పేరిట వైసీపీ అధినేత జగన్ పాల్గొనే సభలు చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో నిర్వహించనున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన రెండు జిల్లాలకు చెందిన వైసీపీ నేతలతో తిరుపతిలో సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి చిత్తూరు లేదా పూతలపట్టులో, తిరుపతి జిల్లాకు సంబంధించి సూళ్లూరుపేట లేదా శ్రీకాళహస్తిలో సభలు నిర్వహిస్తామన్నారు. వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పార్టీ నేతలు పాల్గొన్నారు.

■ డ్రగ్స్ ఆంధ్రగా మార్చేందుకేనా!



డ్రగ్స్ అడ్డాగా ఏపీ

● గంజాయి రాజధానిగా తిరుపతి
● టీడీపీ నేతల ధ్వజం

తిరుపతి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా నిలిపిందని, తిరుపతిని గంజాయి రాజధానిగా మార్చిందని టీడీపీ నేతలు ధ్వజమెత్తారు. సప్తగిరి నగర్‌లోని పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, తిరుపతి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ యువతను మత్తు మందుకు బానిసలను చేశారని విమర్శించారు. నాసిరకం మద్యం బ్రాండ్లతో పేదల జీవితాలతో ఆడుకున్నారన్నారు. విశాఖపట్నం పోర్టులో 25వేల కేజీల మత్తు పదార్థాలు పట్టుకోవడం చూస్తుంటే పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. ఇందులో ప్రధాన పాత్రధారులు, సూత్రధారులు వైసీపీ వారేనని తేలిపోయిందని చెప్పారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి ఎన్నికలు జరపాలని కోరారు. టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్సీ శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షుడు ఎస్వీఎం శ్రీధర్, శంకర్, సుబ్బు యాదవ్, ధనుంజయ, జగ్గు, గంజి సుధాకర్ రెడ్డి, నాగ ప్రతాప్, వెంకటముని, నారాయణ, వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజా, శీను, రూపేష్, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

పంట కాల్వల ఆక్రమణపై విచారణ

● హాజరైన కార్యదర్శులు, వార్డుసభ్యుడు

తిరుపతి రూరల్, మార్చి 23: పాతకాల్వ గ్రామ పంచాయతీలో పంట కాల్వల ఆక్రమణ, కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలు, నిధుల దుర్వినియోగం తదితరాలపై గ్రామ వార్డు సభ్యుడు టి.విజయ్‌కుమార్ కలెక్టర్‌కు స్పందనలో చేసిన ఫిర్యాదు చేశారు. దీనిపై శనివారం ఎంపీడీవో కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈవోపీఆర్డీ గిరిధర్‌రెడ్డి జారీచేసిన ఉత్తర్వులతో పంచాయతీ గ్రేడ్-1 సెక్రటరీ జ్యోతిలత, గ్రేడ్-5 సెక్రటరీ విజయశాంతిలతో పాటు ఫిర్యాదుదారుడితోపాటు పలువురు గ్రామస్తులు విచారణకు హాజరై తమవాదనలు వినిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ఫిర్యాదుదారుడు మాట్లాడుతూ ఉపాధి పథకంలో భాగంగా చెరువులో పనులను మంజూరు చేయించుకుని యంత్రాలతో(ఎక్స్‌కవేటర్) మట్టిని తీసి వకుళమాత ఆలయం వద్ద నింపి రూ.1.20కోట్లు మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. అలాగే పేరూరుబండ వద్ద ఉన్న కుంటని ఆలయంగా నిర్మిస్తామని చెప్పి ఓవ్యక్తి తన ఆధీనంలో ఉంచుకున్నారని, చెరువు కాల్వలను పునరుద్ధరించాలని కోరుతున్నా పట్టించుకోలేదని వివరించారు. అనంతరం ఇరువురు సమర్పించిన రాతపూర్వక పత్రాలను పరిశీలించి.. కలెక్టర్‌కి నివేదిస్తామని ఈవోపీఆర్డీ తెలిపారు. గ్రామస్తులు పి.జయరామిరెడ్డి, జి.సుబ్బారెడ్డి, ఎ.పరమేష్‌రెడ్డి, జి.రవిబాబు, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మాస్టర్ ట్రైనర్స్ ఫ్యాకల్టీ శిక్షణ

తిరుపతి(రూరల్), మార్చి 23: జాతీయ సంస్కృత వర్సిటీలో యూజీసీ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్(ఐకేఎస్) సంయుక్త ఆధ్వర్యంలో ఆరురోజులపాటు నిర్వహించిన మాస్టర్ ట్రైనర్స్ ఫ్యాకల్టీ శిక్షణ శనివారంతో ముగిసింది. ముఖ్య అతిథులుగా వచ్చిన ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ, వేదవర్సిటీ వీసీ ప్రొఫెసర్ రాణీసదాశివమూర్తి, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ భారతీయ జ్ఞానపరంపర మనకు లభించిన వారసత్వ సంపద అని, ఆధునిక కాలంలో భారతీయ విజ్ఞానాన్ని ఐకేఎస్ ద్వారా అందరికీ అందించేందుకు యూజీసీ ఇటువంటి గొప్ప కార్యక్రమానికి నిర్వహించడం ఉపయోగకరమని తెలిపారు. ఐకేఎస్ సెక్రటరీ ప్రొఫెసర్ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ శిక్షణ పొందిన అధ్యాపకులు తమతమ వర్సిటీలలో సెమినార్స్, వర్క్‌షాప్‌లు నిర్వహించి అందరికీ విజ్ఞానాన్ని అందించాలని ఆకాంక్షించారు. వీసీ ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్లు శివరాంభట్, సూర్యనారాయణ, వెంకట్రావు, వివిధ వర్సిటీలకు చెందిన దాదాపు 125మంది అధ్యాపకులు పాల్గొన్నారు.



వేదికపై ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ

తెలుగు యువతకు నియామక పత్రాల పంపిణీ



తిరుపతి, మార్చి23 (ఆంధ్రజ్యోతి) : తెలుగు యువత నగర కమిటీ నాయకులకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ శనివారం నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షుడిగా కరణం సందీప్, కార్యదర్శిగా షేక్ రఫీతోపాటు కమిటీ సభ్యుల నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకన సమస్యలను పరిష్కరించండి

తిరుపతి(విద్య), మార్చి 23: పదో తరగతి పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ నాయకులు డీఈవో డాక్టర్ శేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శనివారం డీఈవోను కలిసిన ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం, ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్‌రెడ్డి ఆ మేరకు డీఈఓకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ కిడ్నీ డయాలసిస్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని, చంటి బిడ్డల తల్లులు, ఉద్యోగ విరమణకు దగ్గరలో ఉన్న వారిని మూల్యాంకనం విధుల నుంచి మినహాయించాలని కోరారు. స్పాట్ వాల్యూయేషన్ సెంటర్‌కు దూరంగా పనిచేస్తున్న, నివాసం ఉంటున్న మహిళా ఉపాధ్యాయులకు, పదోన్నతి పొంది మూడు సంవత్సరాలు పూర్తికాని స్కూల్ అసిస్టెంట్లకు కూడా విధులు కేటాయించొద్దని కోరారు. గత ఏడాది స్పాట్ వాల్యూయేషన్‌కు సంబంధించి బకాయి ఉన్న రుసుం మంజూరు చేయాలని కోరారు. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని డీఈఓ శేఖర్ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.



డీఈవోకు వినతిపత్రం సమర్పిస్తున్న ఉపాధ్యాయులు

టీటీడీ ఈవో పోస్టుకు అర్హులైన ఐఏఎస్‌లు లేరా?

రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి

తిరుపతి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): టీటీడీలో రెగ్యులర్ ఈవోగా పనిచేయడానికి ఏపీలో నిజాయితీ, అర్హత కలిగిన ఐఏఎస్ అధికారులు లేరా అని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. టీటీడీ ఇన్‌ఛార్జి ఈవో ధర్మారెడ్డి డెప్యూటేషన్ గడువు మే 14న ముగుస్తుందని, అయితే ఆ గడువును జూన్ 30వ తేదీ వరకూ పొడిగించాలని సీఎం జగన్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంతో మంది నిజాయితీ కలిగిన అధికారులుండగా ధర్మారెడ్డినే ఎందుకు ఎఫ్ఏసీ ఈవోగా కొనసాగిస్తున్నారనే అనుమానాలు భక్తుల్లో కలుగుతున్నాయని పేర్కొన్నారు. దేవస్థానానికి సంబంధించి ఆర్థిక లావాదేవీలు సక్రమంగా జరుగుతున్నాయా అన్న అనుమానం కలుగుతోందన్నారు. రెగ్యులర్ ఈవోగా ఐఏఎస్ అధికారిని నియమించి ఈ అపోహలను తొలగించాలని కోరారు. టీటీడీకి డెప్యూటేషన్‌పై వచ్చి సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ధర్మారెడ్డిని మాతృ సంస్థకు బదిలీ చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రేపు, ఎల్లుండి కుప్పంలో చంద్రబాబు పర్యటన

కుప్పం, మార్చి 23: తెలుగుదేశం పార్టీ అధినేత, స్థానిక ఎమ్మెల్యే చంద్రబాబు సోమ, మంగళవారాల్లో సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైంది. సోమవారం ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో కుప్పంలోని పీఈఎస్ వైద్య కళాశాలలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ్నుంచి కుప్పంలోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని మధ్యాహ్నం 2 గంటల వరకు నాయకులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కుప్పం ఆర్టీసీ బస్టాండు సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట జరిగే బహిరంగ సభలో పాల్గొని ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. ఈ సభ సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగుతుంది. అక్కడ్నుంచి ఏపీఆర్ కల్యాణ మండపానికి చేరుకుని 6- 7 గంటల మధ్య ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. అనంతరం టీడీపీ కార్యాలయానికి చేరుకుని 7.30 నుంచి రాత్రి 8.30 గంటలదాకా నాయకులతో సమావేశమవుతారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ చేరుకుని రాత్రి బస చేస్తారు.

● మంగళవారం ఉదయం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి 11 గంటలకు కేవీఆర్ కల్యాణ మండపానికి చేరుకుంటారు. పార్టీలో చేరే వారిని కండువాలు కప్పి ఆహ్వానిస్తారు. అనంతరం కుప్పంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు టీడీపీ కార్యాలయానికి చేరుకుని 3.30 గంటలదాకా పార్టీ నేతలతో సమావేశమవుతారు. ఆ తర్వాత రామకుప్పం మండలం రాజుపేట గ్రామం వద్ద హంద్రీ-నీవా కాలువను సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల దాకా పరిశీలిస్తారు. 6 గంటలకు తిరిగి కుప్పంలోని పార్టీ కార్యాలయానికి చేరుకుని 7.45 గంటల దాకా నేతలతో సమావేశమవుతారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు.

సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై ఫిర్యాదు

చంద్రగిరి, మార్చి 23: శ్రీవారిమెట్టు ప్రాంతంలో మసీదు నిర్మిస్తున్నారంటూ కొంతమంది సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని చంద్రగిరి మండలం బందార్లపల్లెకు చెందిన సాజిద్ అహ్మద్ గౌహర్ శనివారం సీఐ రామయ్యకు ఫిర్యాదు చేశాడు. ఎ.రంగంపేట పంచాయతీ పరిధిలో మోహన్‌బాబు విశ్వవిద్యాలయం ఎదురుగా సర్వే నెంబర్ 31-4లో తన పేరుపై వున్న 05.25 సెంట్ల పట్టాభూమిలో మసీదు నిర్మించుకోవడానికి పంచాయతీ అనుమతి తీసుకున్నానన్నారు. అయితే శ్రీవారి మెట్టు ప్రాంతం, శేషాచలం అడవుల్లో మసీదు నిర్మిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వైజాగ్ వాసులు కొందరు ప్రచారం చేశారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రామచంద్రాపురం, మార్చి 23: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీవో ప్రదీప అన్నారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార పక్షోత్సవాలు శనివారంతో ముగిశాయి. గంగిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సీడీపీవోతో పాటు సూపర్‌వైజర్ పావనశ్రీ, రేవతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

శనీశ్వరస్వామికి విశేష పూజలు

రామచంద్రాపురం, మార్చి 23: మండలంలోని రాయలచెరువుకట్ట భవానీ జలకంఠేశ్వరస్వామి ఆలయంలోని ఏకశిల శనీశ్వరస్వామికి శనిత్రయోదశి సందర్భంగా విశేష పూజలు జరిగాయి. అలాగే రాయలచెరువు సమీపంలోని ఛాయాపురం శనీశ్వరాలయంలో ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలోనూ పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రావెల్ ఫిల్లింగ్ ఎక్కడ?

● ప్రమాదాల బారిన వాహనదారులు



సి.మల్లవరంలో సిమెంటు రోడ్లకు ఫిల్లింగ్ చేయని వైనం

తిరుపతి రూరల్, మార్చి 23: తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో తుడా, పంచాయతీ నిధులతో నిర్మించిన సిమెంటు రోడ్లకు ఇరువైపులా బర్మ్ గ్రావెల్ ఫిల్లింగ్ చేయకుండానే వదిలేశారు. దీనివల్ల రోడ్డుకు ఇరువైపులా గుంతలను తలపిస్తూ ప్రమాదకరంగా మారాయి. బైక్‌లపై వెళ్లేవారు, నాలుగు చక్రాల వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధానంగా సి.మల్లవరం, గాంధీపురం పంచాయతీలతోపాటు చాలాచోట్ల నిర్మించిన రోడ్ల వద్ద ఇటువంటి దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత ఇంజనీరింగ్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కవిత అరెస్ట్ ఇప్పటికే ఆలస్యమైంది

● తెలంగాణ మంత్రి దామోదర రాజ నరసింహ

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణంలో తెలంగాణ ఎమ్మెల్సీ కవితను ఎప్పుడో అరెస్ట్ చేయాల్సి ఉందని తెలంగాణ మంత్రి దామోదర రాజ నరసింహ అభిప్రాయపడ్డారు. తిరుమల శ్రీవారిని శనివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. తెలంగాణాలో రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానాలను దక్కించుకుంటుందన్నారు. తెలంగాణాలో మంచి పరిపాలన వచ్చిందని, అభివృద్ధి చేస్తామనే విశ్వాసముందని అన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన సుగుణమ్మ

తిరుపతి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : సర్వేపల్లి పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న నారా భువనేశ్వరిని తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ కలిసి శాలువాతో సత్కరించారు. టీడీపీ సీనియర్ నాయకుడు శ్రీహరినాయుడు కూడా ఆమెను కలిసిన వారిలో ఉన్నారు.



తుపాకులను పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలి

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 23: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రైవేటు వ్యక్తులు తుపాకులను సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో డిపాజిట్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లో ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి ఆయుధ లైసెన్స్ స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్లకు, ఎక్స్ సర్వీస్‌మన్‌లకు మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 503 తుపాకులున్నాయని, ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో 407 డిపాజిట్ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, డీఆర్వో పెంచలకిషోర్, ఈఆర్వోలు అదితిసింగ్, రవిశంకర్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి, చంద్రముని, సి సెక్షన్ సూపరింటెండెంట్ గంగయ్య పాల్గొన్నారు.

27న పలమనేరులో ప్రజాగళం

పలమనేరు, మార్చి 23: పలమనేరులో ఈనెల 27వ తేది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్ర జరగనుందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇక్కడి టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమం ఇక్కడ ప్రారంభం కానుండటం నియోజకవర్గ ప్రజలకు ఒక సువర్ణ అవకాశమని పేర్కొన్నారు.ప్రగళం సందర్భంగా నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రీవెన్స్ సెల్‌లో ప్రజలే లిఖితపూర్వకంగా చంద్రబాబు సమక్షంలో తెలియజేసేందుకు అవకాశం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో పూర్తి చేయాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 23 : వేసవి నేపథ్యంలో జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వర్చువల్ విధానంలో తాగునీటి ఎద్దడి, ఉపాధి హామీ పథకం వంటి పలు పథకలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హాజరయ్యారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పట్టణాల్లో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట బోర్లు వేయాలని, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ఉపాధి కూలీలకు వంద రోజులు పనిదినాలు కల్పించాలని ఆదేశించారు. డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు 562 మంది గైర్హాజరు

తిరుపతి(విద్య), మార్చి 23: పదో తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షకు 27,388 మందికి గాను 26,826 మంది విద్యార్థులు హాజరయ్యారని డీఈవో డాక్టర్ శేఖర్ తెలిపారు. 562 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. 97.94 శాతం హాజరయ్యారని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగలేదని వెల్లడించారు.



నాయకులు పేర్లతో కూడిన శిలాఫలకం

వారమైనా 'కోడ్' కూయలేదు

తిరుపతి(కొర్లగుంట), మార్చి 23 : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి వారమవుతోంది. డీబీఆర్ రోడ్డులోని సర్వేపల్లె రాధాకృష్ణ ప్రాథమికోన్నతపాఠశాల ముందు రాజకీయ నేతల పేర్లతో ఏర్పాటు చేసిన శిలాఫలకానికి ముసుగు వేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. పిల్లలను వదిలేందుకు వచ్చే తల్లిదండ్రులు దీన్ని చూసి ఇక్కడ కోడ్ వర్తించదా అని చర్చించుకోవడం కనిపిస్తోంది.

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఇంటి దొంగలు

ఏడాది కాలంలో జిల్లాలో 7 కేసుల నమోదు



తిరుపతి(నేరవిభాగం), మార్చి 23 : జిల్లాలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఇంటి దొంగలు ఎక్కువయ్యారు. ఈ ఏడాది ఇప్పటివరకు 7 కేసులు నమోదు కావడమే దీనికి నిదర్శనంగా చెప్పవచ్చు. తిరుపతి టీవీఎస్ షోరూం వద్ద ఉన్న దుకాణంలో సేల్స్‌మెన్ దండు విజయ్, సూపర్‌వైజర్ నరసింహులు మద్యం బాటిళ్లు తరలిస్తూ అర్బన్ సెబ్ అధికారులకు పట్టుబడ్డారు. వారిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపారు. తనపల్లి దుకాణం నుంచి రాయల్ ప్యాలెస్ మద్యం బాటిళ్లు తిరుచానూరుకు స్కూటీలో తరలిస్తుండగా రూరల్ సెబ్ సీఐ భీమలింగం పట్టుకున్నారు. దుకాణంలో పనిచేసే సూపర్‌వైజర్లు అబ్దుల్ రహమాన్, ఎస్.రాజు, ట్రాన్స్‌పోర్టర్లు యుగంధర్, సుబ్బులను అరెస్టు చేశారు. వారి నుంచి 102 మద్యం బాటిళ్లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. ఇలా ఏడాది కాలంలో 7 కేసులు నమోదయ్యాయి. మద్యం దుకాణాలకు తోడు పట్టణాలు, పల్లెల్లో గొలుసు దుకాణాలు పెరిగిపోయాయి. ప్రభుత్వ దుకాణాల్లో మూడు బాటిళ్లకు మించి కొనుగోలు చేయకూడదని నిబంధన ఉంది. అలాంటిది అడ్డదారుల్లో దుకాణాల్లోని సేల్స్‌మెన్‌లు, సూపర్‌వైజర్లు చేతులు కలిపి వందల సంఖ్యలో మద్యం సీసాలు గొలుసు దుకాణాలకు తరలిస్తూ లాభపడుతున్నారు. అలా తరలించి క్వార్టర్ బాటిల్‌పై రూ. 100 అదనంగా విక్రయిస్తున్నారు.

ఎన్నికల వేళ పెరుగుతున్న అక్రమ నిల్వలు

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడడంతో రాజకీయ నాయకులు మద్యం దుకాణాల సిబ్బందితో కుమ్మక్కై సీసాకు రూ.80 నుంచి రూ.100 అదనంగా చెల్లించి, బెల్టు షాపులకు అక్రమంగా సరుకు సరఫరా చేస్తున్నారు. బాగా డిమాండ్ ఉన్న బ్రాండ్‌లను పక్కన పెట్టి రాత్రివేళ చప్పుడు లేకుండా సరఫరా చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు పట్టుకున్నా కేసులు లేకుండా చూస్తున్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి





మాట్లాడుతున్న ఆషా - నివాళి అర్పిస్తున్న ఆర్ఎస్‌యూ నాయకులు

తిరుపతి(విద్య), మార్చి 23 : అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించడమే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ జిల్లా (పీడీఎస్‌ఓ) కార్యదర్శి ఆర్.ఆషా అన్నారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభను పీడీఎస్‌ఓ ఆధ్వర్యంలో ఎస్వీ ఐటీఐ కాలేజీలో శనివారం నిర్వహించారు. అతిచిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలు పెట్టిన భగత్‌సింగ్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో..

రివల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యూ) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం నగరంలోని ఆర్ఎస్‌యూ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ బాటలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోసిరెడ్డి, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చండి

తిరుపతి,మార్చి23(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ప్రసాద్, పి.నరేంద్ర కోరారు. దేశవ్యాప్త జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి ఎమ్మెల్యే కరుణాకరరెడ్డికి శనివారం వినతిపత్రం సమర్పించారు. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రతకు చట్టం తీసుకురావాలని, వేతన సవరణ కోసం వేజ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

మేలో క్రీడా శిక్షణ శిబిరాలు

తిరుపతి(క్రీడలు), మార్చి 23: మే ఒకటి నుంచి 31వ తేదీ వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాకాధికారి సయ్యద్‌సాహెబ్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆదేశాల మేరకు 8నుంచి 14సంవత్సరాల వయస్సున్న విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తిరుపతి జిల్లావ్యాప్తంగా 50 శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిబిరాలు నిర్వహించదలచిన ఔత్సాహికులైన పీఈటీలు, పీడీలు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా సంఘాలు, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఈనెల 31లోపు జిల్లా క్రీడాధికారిని సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9542034270ను సంప్రదించాలని తెలిపారు.

ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ ఆఫీసు ప్రారంభం



తిరుపతి అర్బన్, మార్చి 23: వీవీమహల్ రోడ్డులో ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ కార్యాలయాన్ని శనివారం ఆ సంస్థ రీజనల్ మేనేజర్ జయప్రకాష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆధునికీకరించిన కార్యాలయంలో ఖాతాదారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గృహ నిర్మాణానికి, మరమ్మతుకు, కొనుగోలుకు, పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, వివాహం వంటి వాటికి ఆస్తి తనఖా రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ మార్కెటింగ్ రీజనల్ హెడ్ రామకృష్ణారావు, ఆపరేషన్ మేనేజర్ సూరపనేని మానస, క్లస్టర్‌హెడ్ శ్రీనివాససాయి, ఏరియా మేనేజర్ పురుషోత్తం పాల్గొన్నారు.

నేటి ఉదయం నుంచి తుంబుర తీర్థానికి అనుమతి

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో తుంబురతీర్థ ముక్కోటి ఉత్సవం ఆది, సోమవారాల్లో నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, సోమవారం ఉదయం 5 నుంచి 11 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతించనున్నారు. అడవి మార్గంలో ఎక్కువదూరం నడవాల్సి వస్తుంది కాబట్టి గుండె, శ్వాసకోస సమస్యలు, స్థూలకాయం ఉన్న వారికి అనుమతి లేదని టీటీడీ ఇప్పటికే స్పష్టం చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా టీటీడీ ఏర్పాట్లు చేసింది.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.38 కోట్లు

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.38 కోట్లు లభించింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించి శనివారం ఉదయం ప్రకటించింది. ఇక, శుక్రవారం 59,236 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 25,446 మంది తలనీలాలు సమర్పించారు.

తిరుమలలో రేపు పౌర్ణమి గరుడసేవ

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో సోమవారం పౌర్ణమి గరుడ సేవ నిర్వహించనున్నారు. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా గరుడవాహన సేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన మలయప్పస్వామి గరుడునిపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు: ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రముని

సూళ్లూరుపేట, మార్చి 23: ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి(ఆర్డీవో) ఆర్.చంద్రముని అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అధికారులందరూ ఎన్నికల నియమావళిని తప్పకుండా అనుసరించాలని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్, మోడల్ కోడ్ అధికారులకు పర్యటిస్తున్నారని తెలిపారు. అందరూ సమన్వయంతో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున భద్రత పరంగా ఎటువంటి రాజీ ఉండదని, ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి



ఖాళీబిందెలతో నిరసన తెలుపుతున్న సంధ్యారాణి, తెలుగు మహిళలు

గూడూరు, మార్చి 23: పట్టణంలో వారం రోజులుగా తాగునీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సమస్య పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సతీమణి సంధ్యారాణి అన్నారు. శనివారం స్థానిక టవర్‌క్లాక్ సెంటర్ వద్ద తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణానికి తాగునీరు అందించే పైపులైన్లు మరమ్మతులకు గురికావడంతో వారం రోజులుగా తాగునీరు సరఫరా కాక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు కాలయాపన చేయడం మంచిపద్ధతి కాదన్నారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే తాగునీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మట్టం శ్రావణి, గుండాల లీలావతి, తాళ్ల సుబ్బమ్మ, భారతి, శ్రీదేవి, శ్యామల, సుప్రజ, సుధా, లక్ష్మి, శైలజ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

రేపు, ఎల్లుండి కుప్పంలో

చంద్రబాబు పర్యటన

కుప్పం, మార్చి 23: తెలుగుదేశం పార్టీ అధినేత, స్థానిక ఎమ్మెల్యే చంద్రబాబు సోమ, మంగళవారాల్లో సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైంది. సోమవారం ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో కుప్పంలోని పీఈఎస్ వైద్య కళాశాలలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ్నుంచి కుప్పంలోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని మధ్యాహ్నం 2 గంటల వరకు నాయకులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కుప్పం ఆర్టీసీ బస్టాండు సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఎదుట జరిగే బహిరంగ సభలో పాల్గొని ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. ఈ సభ సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగుతుంది. అక్కడ్నుంచి ఏవీఆర్ కల్యాణ మండపానికి చేరుకుని 6- 7 గంటల మధ్య ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. అనంతరం టీడీపీ కార్యాలయానికి చేరుకుని 7.30 నుంచి రాత్రి 8.30 గంటలదాకా నాయకులతో సమావేశమవుతారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్టహౌస్ చేరుకుని రాత్రి బస చేస్తారు.

● మంగళవారం ఉదయం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి బయలుదేరి 11 గంటలకు కేవీఆర్ కల్యాణ మండపానికి చేరుకుంటారు. పార్టీలో చేరే వారిని కండువాలు కప్పి ఆహ్వానిస్తారు. అనంతరం కుప్పంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు టీడీపీ కార్యాలయానికి చేరుకుని 3.30 గంటలదాకా పార్టీ నేతలతో సమావేశమవుతారు. ఆ తర్వాత రామకుప్పం మండలం రాజుపేట గ్రామం వద్ద హంద్రీ-నీవా కాలువను సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటలదాకా పరిశీలిస్తారు. 6 గంటలకు తిరిగి కుప్పంలోని పార్టీ కార్యాలయానికి చేరుకుని 7.45 గంటలదాకా నేతలతో సమావేశమవుతారు. ఆర్‌అండ్‌బీ గెస్టహౌస్‌లో బస చేస్తారు.

27న పలమనేరులో ప్రజాగళం

పలమనేరు, మార్చి 23: పలమనేరులో ఈనెల 27వ తేది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్ర జరగనుందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇక్కడి టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ కార్యక్రమం ఇక్కడ ప్రారంభం కానుండటం నియోజకవర్గ ప్రజలకు ఒక సువర్ణ అవకాశమని పేర్కొన్నారు.ప్రగళం సందర్భంగా నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే గ్రీవెన్స్ సెల్‌లో ప్రజలే లిఖితపూర్వకంగా చంద్రబాబు సమక్షంలో తెలియజేసేందుకు అవకాశం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో పూర్తి చేయాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గూడూరు

సూళ్లూరుపేట/వెంకటగిరి

28న చేపల చెరువుల వేలం

వెంకటగిరి, మార్చి 23: మున్సిపాలిటీ పరిధిలోని చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు కోసం ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు కమిషనర్ రషీద్ తెలిపారు. అమ్మవారిపేట, చెవిరెడ్డిపల్లి, పెరియవరం, మరాటపల్లి, మనులాలపేట, కుమ్మరిగుంట, ధర్మాపురం, పొలిశెట్టిగుంట చెరువుల్లో చేపలు పట్టుకునే హక్కు వేలం శుక్రవారం నిర్వహించాల్సి వుండగా ఎవరు హాజరు కాకపోవడంతో ఈనెల 28వ తేదీకి వాయిదా వేసినట్లు కమిషనర్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ధరావత్తు రూ.5000 చెల్లించాలని కోరారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ

వెంకటగిరి టౌన్, మార్చి 23: స్థానిక బంగారుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి హరి, క్షయ, కుష్టు, ఎయిడ్స్ నియంత్ర అధికారిణి అరుణ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు, ఏఎన్ఎంలు

విజన్ ఉన్న నాయకుడే హీరో

చంద్రబాబు దార్శనికతను తలచుకుంటున్న ప్రజలు ● హీరో మోటార్స్‌కు ఆరు వసంతాలు పూర్తి

సత్యవేడు, మార్చి 23: నాయకుడికి విజన్ ఉండాలనేందుకు సాక్ష్యం సత్యవేడు మండలం మాదనపాళెంలో నడుస్తున్న హీరో పరిశ్రమ. చంద్రబాబు దార్శనికతకు ప్రతిరూపంగా ఆరేళ్ల కిందట ఏర్పడ్డ హీరో మోటార్స్ పరిశ్రమ ప్రస్తుతం 5వేల మందికి ఉపాధి చూపుతోంది. నవ్యాంధ్ర ఏర్పడిన నూరు రోజుల్లోనే 'హీరో పరిశ్రమ'ను పట్టుబట్టి రాష్ట్రానికి తీసుకొచ్చారు చంద్రబాబు. ఆ తర్వాత కియా, అపోలో లాంటి ఎన్నో భారీ పరిశ్రమలు రాష్ట్రానికి క్యూకట్టాయి. అయితే ఇదంతా అలవోకగా ఏమీ జరగలేదని పాత రోజులను ఈ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. జగన్ పాలనలో జిల్లా నుంచి పరిశ్రమలు పరారైన తీరును తలచుకుంటున్నారు. చంద్రబాబుతో జగన్‌ను పోల్చుకుని ఒక్క చాన్స్ ఇచ్చి మోసపోయామని నిట్టూరుస్తున్నారు.

2014 సెప్టెంబర్ 15న అప్పటి టీడీపీ ప్రభుత్వం మాదనపాళెంలో 600 ఎకరాల భూమిని హీరో మోటార్స్ పరిశ్రమకు కేటాయించింది. 2018 మార్చి 23న పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే భూములను ఇవ్వడానికి రైతులు నిరాకరించారు. వాస్తవానికి ఈ భూములు గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి సంబంధించినవి. 2003లోనే ఈ భూములను ఏపీఐసీసీకి బదలాయించారు. శ్రీసిటీ ఏర్పాటుకు భూములు త్యాగం చేసిన రైతులు వీటిని చదును చేసుకుని సాగు చేసుకుంటున్నారు. తమకు తిండిపెట్టే భూములను వదులుకోబోమని తొలుత వారు పట్టుబట్టారు. అప్పటి కలెక్టర్ సిద్ధార్థజైన్, ప్రజాప్రతినిధులు రైతులను ఒప్పించారు. రూ.20లక్షలతో గ్రామస్తులకు నూతన ఆలయాన్ని నిర్మించారు. ఇక హీరో పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయనుకున్న సమయంలో ఈ భూములను గతంలో ప్రభుత్వం తమకిచ్చిందంటూ చెన్నైకి చెందిన ఐశ్వర్య సంస్థ కోర్టుకెక్కింది. దాదాపు నాలుగేళ్ల ఈ వివాదం కోర్టులో నలిగింది. ఓ దశలో పరిశ్రమను ఇతర రాష్ట్రానికి తరలించాలని హీరో సీఎండీ పవన్ ముంజాల్ నిర్ణయానికొచ్చేశారు. దీంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. స్వయంగా పవన్‌ముంజాల్ ఇంటికివెళ్లి వారికి ప్రభుత్వం తరఫున భరోసానిచ్చారు. నిర్ణయం మార్చుకుని ఏపీకి వచ్చేలా ఒప్పించారు. ఫలితంగా రూ.1600 కోట్ల పెట్టుబడితో మూడు దశల్లో నిర్మితమయిన హీరో ప్లాంట్ 2020లో పూర్తయి ఉత్పత్తిని ప్రారంభించింది. ఏటా 1.8మిలియన్ యూనిట్ల మోటార్ సైకిళ్లు, స్కూటర్ల తయారీ లక్ష్యంగా కార్యకలాపాలు జరుగుతున్నాయి.



హీరో పరిశ్రమకు భూమిపూజ చేస్తున్న చంద్రబాబు

టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపిన 'నిజం గెలవాలి'

గూడూరు అర్బన్/వాకాడు, మార్చి 23: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన గూడూరు నియోజకవర్గంలో పర్యటన విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. చిల్లకూరులోని ఏ-5 హోటల్‌లో భువనేశ్వరి నిర్వహించిన మాటామంతి కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనడం శ్రేణుల్లో జోష్ నింపింది. అలాగే వాకాడు మండలంలోని తిరుమూరు పర్యటనకు వచ్చిన నారా భువనేశ్వరిని చూసేందుకు గూడూరు నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. వారినుద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ మనం, మన కుటుంబం, మనమంతా ఒక్కటే... టీడీపీని గెలిపించేందుకు మనమందరం సిద్ధమా... సంసిద్ధమా... సై... అంటూ ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ మాట్లాడుతూ మహిళల సమస్యలను తీర్చగలిగేది కేవలం టీడీపీ ప్రభుత్వమే అన్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ సమయంలో మనోవేదనకు గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను నేరుగా కలిసి వారిని ఓదార్చాలని భువనేశ్వరి సంకల్పం తీసుకున్నారన్నారు. వైసీపీ పాలనలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న ఎన్నికలలో మహిళలందరూ చంద్రబాబుకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు పాటుపడింది చంద్రబాబునాయుడేనని అన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు పరిచారని గుర్తుచేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే మహిళలకు రక్షణ ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రశ్నించినందుకే చంద్రబాబుపై కక్షతో అక్రమంగా జైలుకు పంపారని అన్నారు. సొంత బాబాయిని హత్య చేసిన వారి పాలనలో ధైర్యం చేసి బయటకు వచ్చిన నారా భువనేశ్వరి టీడీపీ కుటుంబసభ్యులను ఓదార్చుతున్నారని అన్నారు. ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్ర ప్రజలను పీక్కుతింటున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నెలవల సుబ్రహ్మణ్యం, దువ్వూరు మధుసూదనరెడ్డి, కుంచం దయాకర్, ఉచ్చూరు ప్రసాద్‌రెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి, తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, తుమ్మల మోహన్‌నాయుడు, బత్తిన ప్రమీల, యల్లబోతు రాజగోపాల్‌రెడ్డి, దువ్వూరు భారతీరెడ్డి, షేక్ గౌస్‌మోహిద్దీన్, గోపాల్, మోహన్‌రెడ్డి, చిరంజీవమ్మ, సునీతమ్మ, వేణునాయుడు, మామిడి గోవిందయ్య, నెల్లూరు సుధాకర్‌రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



నారా భువనేశ్వరిని సన్మానించి పూలమొక్క అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, సంధ్యారాణి దంపతులు

షార్ కాలనీలో చోరీ

24 సవర్ల బంగారు ఆభరణాల అపహరణ



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, సీఐ

సూళ్లూరుపేట, మార్చి 23: శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్‌లోని పేస్-2లో కాలనీలో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శ్రీహరికోట పోలీసుల కథనం మేరకు.. కాలనీలోని 327 నంబరు ఇంట్లో నివాసం ఉంటున్న నిర్మల షార్ ఆస్పత్రిలో హెడ్ నర్సుగా పనిచేస్తున్నారు. ఈనెల 18న కుటుంబ సభ్యులతో కలసి తన స్వస్థలమైన రాజమండ్రికి వెళ్లారు. శనివారం మధ్యాహ్నం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తలుపు తీసి ఉంది. లోపల ఉన్న వస్తువులు చిందరబందరగా ఉండడంతో పాటు బీరువా తీసి ఉన్న 24 సవర్ల బంగారు ఆభరణాలు కనిపించలేదు. చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శ్రీహరికోట ఎస్ఐ రఘునాథ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇంటి పరిశీలించి బాధితులను విచారించారు. నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి, సూళ్లూరుపేట సీఐ మధుబాబు కూడా వచ్చి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు వారాల క్రితం సూళ్లూరుపేటలోని షార్ ఉద్యోగులు ఉండే డీవోఎస్, డీఆర్‌డీఎల్ కాలనీల్లో మూడు ఇళ్లలో చోరీ జరిగింది. అత్యంత భద్రత ఉండే శ్రీహరికోట లోపల కాలనీల్లో చోరీ జరగడం నిఘా వైఫల్యమేనని తెలుస్తోంది.

విజయశ్రీని గెలిపించండి



కరపత్రాలను అందజేస్తున్న టీడీపీ నేతలు

పెళ్లకూరు, మార్చి 23: మండలంలోని బంగారంపేట, మోదుగులపాలెం గ్రామాల్లో శనివారం టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో నెలకొన్న ఏ ఒక్క సమస్యనూ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో డాక్టర్ నెలవల విజయశ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి వట్టికుండల శేఖర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్రప్రసాద్ రెడ్డి, నాయకులు పేరం రమేష్ నాయుడు, మధుసూదన్ నాయుడు, కందమూడి శివకుమార్, హరినాయుడు, సిద్దులయ్యానాయుడు, నరేంద్రయాదవ్, వెంకటసుబ్బయ్య, సుధాకర్‌రెడ్డి, గురవయ్య, చలపతి, పోలయ్య రమణయ్య, వాసు, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సమావేశానికి అనుమతులు లేవు

కోట, మార్చి 23: పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశానికి ఎలాంటి అనుమతులు లేవని ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. సమావేశం నిర్వహించిన నాయకులకు నోటీసులు జారీ చేయాలని ఈవోపీఆర్‌డీను ఆదేశించారు.

స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించాలి

- **నేతలకు కలెక్టర్ విజ్ఞప్తి**
- **ఎన్నికల యాప్‌పై అవగాహన**

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 23: జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ రాజకీయ పక్షాలను కోరారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్, ఎన్నికల యాప్ తదితరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రీపోలింగ్‌కు తావులేకుండా చర్యలు చేపడతామన్నారు. ఓటరును ప్రలోభాలకు గురిచేయడం, భయపెట్టడం చేయకూడదని సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో, వాణిజ్య సంస్థల స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించమని తేల్చి చెప్పారు. ర్యాలీలు తప్పనిసరి అయితే సువిధ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం వరకు చేసిన ఖర్చులన్నీ ఆయా పార్టీల ఖాతాల్లో నమోదు చేస్తామని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి అభ్యర్థి వ్యక్తిగత ఖాతాల్లో నమోదవుతుందని చెప్పారు. ఆర్వో అనుమతి లేకుండా బైక్ ర్యాలీ, ఇతర ర్యాలీలను నిర్వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీఆర్వో పెంచలకిషోర్, ఈఆర్వోలు ఆదితిసింగ్, కిరణ్‌కుమార్, రవిశంకర్‌రెడ్డి, నిషాంత్‌రెడ్డి, చంద్రముని, పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల నేతల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుమలలో రేపు పౌర్ణమి గరుడసేవ

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో సోమవారం పౌర్ణమి గరుడసేవ నిర్వహించనున్నారు. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా గరుడవాహన సేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన మలయప్పస్వామి గరుడునిపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు.

నేటి ఉదయం నుంచి తుంబుర తీర్థానికి భక్తుల అనుమతి

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో తుంబురతీర్థ ముక్కోటి ఉత్సవం ఆది, సోమవారాల్లో నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, సోమవారం ఉదయం 5 నుంచి 11 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతించనున్నారు. అడవి మార్గంలో ఎక్కువదూరం నడవాల్సి వస్తుంది కాబట్టి గుండె, శ్వాసకోస సమస్యలు, స్థూలకాయం ఉన్న వారికి అనుమతి లేదని టీటీడీ ఇప్పటికే స్పష్టం చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా టీటీడీ ఏర్పాట్లు చేసింది.

భగత్‌సింగ్ స్ఫూర్తితో వైసీపీని తరిమికొడదాం



భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న సమాచార హక్కుల వేదిక కార్యకర్తలు

పుత్తూరు అర్బన్, మార్చి 23: పరాయిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్వపరిపాలన కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను అలంబిస్తున్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని సమాచార హక్కుల వేదిక కార్యదర్శి మురగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురగారెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రకృతి వనరులైన ఇసుక, గ్రావెల్, మట్టి, కంకరను దోచుకున్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధించడంతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేయడం, మహిళలపై దాడులతో అరాచకపాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీలకు దోచిపెట్టడానికే అధికారం వెలగబెట్టినట్లుందని విమర్శించారు. కార్యక్రమంలో ఎన్.వెంకటరత్నం, అంకయ్య, హరీష్, హేమలత, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఐటీయూ నాయకులు వెంకటేష్, విజయ్, సుబ్రహ్మణ్యం, పురుషోత్తం, రమేష్ పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం



వడమాలపేట, మార్చి 23: అప్పలాయగుంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి గ్రామోత్సవం, ఊంజల సేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు చేపట్టారు. సాయంత్రం ఉభయ నాంచారులతో ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారిని సర్వాభరణాలు, పూలమాలలతో ఊయలలో అలంకరించి వేదమంత్రాలు, భక్తులు గోవిందనామ స్మరణల నడుమ శ్రీవారి ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన పద్మావతీ అండాల్ సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని మేళతాలలు, మంగళ వాయిద్యాల నడుమ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేల, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో పెట్రేగిపోతున్న డ్రగ్స్ మాఫియా: టీడీపీ

నారాయణవనం, మార్చి 23: వైసీపీ పాలనలో డ్రగ్స్ మాఫియా పెట్రేగిపోయి యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు భాస్కరన్ విమర్శించారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి పాలనతో రాష్ట్రంలోని యువత మత్తుకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు పెట్టుబడులను తీసుకొచ్చి రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. విశాఖపట్నంను రాజధాని చేస్తానని చెప్పి డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వైసీపీ నేత విజయసాయిరెడ్డి విశాఖపట్నంలో దొరికిన డ్రగ్స్‌ను టీడీపీకి అంటకడుతున్నారని, అలాగైతే ఈనెల 16న కంటైనర్‌లో వచ్చిన డ్రగ్స్‌ను సీబీఐ అధికారులు బయటకు తీయడానికి చేసిన ప్రయత్నాలను రాష్ట్రాధికారులు ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు మన రాష్ట్రంలో దొరుకుతున్నాయని తెలిపారు. వైసీపీ నేతలు చేసే అక్రమాలు, అరాచకాలను టీడీపీపైకి నెట్టేయడం కొత్తకాదని, వివేకానందరెడ్డి హత్య, కోడికత్తి కేసులనూ చంద్రబాబుకు అంటగట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని భాస్కరన్ అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోవిందస్వామి, హరి, రవి, దొరవేలు, నరేష్, గోవిందశెట్టి, కృష్ణన్, సోము, మునస్వామి, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

వైభవంగా పద్మావతీదేవి ఉయ్యాల సేవ



నారాయణవనం, మార్చి 23: మండల కేంద్రంలోని పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పంగోణోత్తర ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారి ఊంజలసేవ వైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్య కైంకర్యాల అనంతరం అమ్మవారికి ప్రత్యేక తిరుమంజనం జరిపారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవర్లను అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆలయ అంతర ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య అమ్మవారిని ఊంజల మండపంలో ఊయలపై కొలువదీర్చి, ఊయల సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాధికారి నాగరాజు, ఏఈవో పార్థసారథి, సూపరిటెండెంట్ ధర్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి వీడ్కోలు



రేణిగుంట, మార్చి 23: మాజీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి విమానాశ్రయంలో టీడీపీ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం గూడూరు, సర్వేపల్లిలో నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గాన తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళగిరి ఎమ్మెల్సీ అనురాధ, తిరుపతి టీడీపీ ఇన్‌చార్జి సుగుణమ్మ, మహిళ నాయకులు సత్కరించారు.

డ్రగ్ మాఫియాతో రాష్ట్రాన్ని చిదిమేస్తున్న జగన్

బొజ్జల సుధీర్ రెడ్డి ఆగ్రహం



శ్రీకాళహస్తి, మార్చి 23: డ్రగ్ మాఫియాతో రాష్ట్రాన్ని వైసీపీ అధినేత జగన్ చిదిమేస్తున్నారని శ్రీకాళహస్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో భారీగా డ్రగ్స్ పట్టుబడిన ఘటనపై శనివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల నుంచి వైసీపీ నాయకులు విశాఖ కేంద్రంగా విదేశాల నుంచి పెద్ద ఎత్తున మత్తు పదార్థాల లావాదేవీలు నిర్వహించారని ఆరోపించారు. బ్రెజిల్ దేశ అధ్యక్షుడికి విజయసాయి రెడ్డి ఎందుకు ట్వీట్ చేశారని ప్రశ్నించారు. అలాగే సీబీఐ అధికారుల విచారణకు రాష్ట్ర అధికారులు సహకరించకుండా ఎందుకు ఆటంకాలు కలిగించాలని నిలదీశారు. భారీగా పట్టుబడిన డ్రగ్స్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచంద్రరావు కుటుంబం మొత్తం వైసీపీ వ్యవస్థాపక సభ్యులేనని చెప్పారు. ప్రజలు వైసీపీకి ఒక అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర యువతను మత్తుతో చిత్తు చేశారని వాపోయారు. వైసీపీ పాలకులకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు

శ్రీకాళహస్తి, మార్చి 23: శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గోవా మంత్రి మావిన్ గొడింహోకు స్థానిక బీజేపీ నేతలు దర్శన ఏర్పాట్లుచేశారు. ఐఏఎస్‌అధికారి చక్రవర్తి కుటుంబ సమేతంగా విచ్చేసి, రాహు కేతుసర్పదోష నివారణ పూజలను చేసుకున్నారు.

నేడు ఊంజల్ సేవ: పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి ఆలయంలో ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లు పురవీధుల్లో విహరించనున్నారు.

750 బిల్వ మొక్కల వితరణ: నెల్లూరు జిల్లా మాచర్లవారిపాలెం గ్రామానికి చెందిన కేశవరెడ్డి 750 త్రిదళ బిల్వ మొక్కలను ముక్కంటి ఆలయానికి వితరణ చేశారు. ఈ మొక్కలను భరద్వాజ తీర్థంలో శనివారం ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులుకు అందజేశారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం: ముక్కంటి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానం పథకానికి కరీంనగర్‌కు చెందిన కొమరయ్య దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. కొమరయ్య దంపతులు శనివారం పీఆర్వో కార్యాలయంలో అధికారులను కలిసి ఈ మొత్తాన్ని అందజేశారు.

శనీశ్వర స్వామికి విశేష పూజలు: ఆలయంలో శనీశ్వర స్వామికి విశేష పూజలు జరిగాయి. శనిత్రయోదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి శనీశ్వర అభిషేకం జరిపించుకున్నారు.

విద్యార్థులకు అభినందన



శ్రీకాళహస్తి, మార్చి 23: ఎర్రగుడిపాడు ప్రాథమిక పాఠశాలకు చెందిన 11మంది విద్యార్థులు ఇటీవల గురుకులంలో ప్రవేశం కోసం పరీక్షకు హాజరయ్యారు. ఇందులో ఆరుగురు మంచి మార్కులు సాధించి శ్రీకాళహస్తి కసా గార్డెన్, సత్యవేడు గురుకులంలో స్థానం పొందారు. మరో ఐదుగురు మొదటి ప్రాధాన్యత కింద పూతలపట్టు గురుకుల పాఠశాలలో ప్రవేశం లభించింది. ప్రతిభ చూపిన విద్యార్థులను శనివారం పాఠశాలలో హెచ్‌ఎం హరికృష్ణ ప్రసాద్ అభినందించారు. టీచరు లక్ష్మణ్ రావు, ప్రగతి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు నివాళి

శ్రీకాళహస్తి, మార్చి 23: పట్టణంలోని 19వ వార్డుకు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మునికృష్ణమనాయుడు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు వెంకట రామానాయుడు, గోపి, లోకేష్, హరికృష్ణ తదితరులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

క్షయవ్యాధిని నిర్మూలిద్దాం

వరదయ్యపాళెం, మార్చి 23: క్షయవ్యాధిని నిర్మూలిద్దామని వైద్యులు లావణ్య, అనిత అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినం సందర్భంగా చిన్నపాండూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్‌ఎడ్యుకేటర్ రవీంద్రుడు, పీహెచ్‌ఎన్ రాణెమ్మ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల తనిఖీ

కేవీబీపురం మార్చి 23: మండలంలోని పోలింగ్ బూత్‌లను శనివారం రిటర్నింగ్ అధికారి నరసింహులు, తహసీల్దార్ శ్రీరాముల నాయక్, ఎంపీడీవో రెడ్డెప్ప తనిఖీ చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. వీఆర్వోలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

శరవేగంగా గంగమ్మ గుడి నిర్మాణ పనులు

కేవీబీపురం మార్చి 23: మండలంలోని తిమ్మసముద్రం గిరిజన కాలనీలో టీడీపీ సర్పంచ్ దొరబాబు నాయుడు చేపట్టిన గంగమ్మ గుడి పనులు శరవేగంగా సాగుతున్నాయి. తన సొంత నిధులతో గుడిని నిర్మిస్తున్న నిర్మిస్తున్న సర్పంచ్‌కు గిరిజనులు తమ వంతుగా శ్రమదానం చేస్తున్నారు.

అధినేత నిర్ణయానికి కట్టుబడి ఉంటాం


పవన్ కళ్యాణ్‌తో వినుత దంపతులు

శ్రీకాళహస్తి, మార్చి 23: జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని శ్రీకాళహస్తి ఇన్‌చార్జి వినుత దంపతులు తెలిపారు. తమ అధినేతను కలిశామని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని పేర్కొన్నారు.

పల్లికొండేశ్వరుడి సేవలో తమిళ హాస్యనటుడు సెంథిల్

నాగలాపురం, మార్చి 23: సురుటుపల్లె పల్లికొండేశ్వర స్వామిని శనివారం కుటుంబీకులతో కలిసి ప్రముఖ తమిళ సినీ హాస్యనటుడు సెంథిల్ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు దర్శన ఏర్పాట్లు చేశారు.

72 రోజుల్లో హుండీ ఆదాయం రూ.7.98 లక్షలు

ఆలయంలో శనివారం హుండీ లెక్కింపు జరగ్గా.. 72 రోజులకు రూ.7,98,570 ఆదాయం వచ్చినట్లు ఆలయ జూనియర్ అసిస్టెంట్ శరవణ తెలిపారు. తిరుపతి డివిజన్ గ్రూప్ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ పనిరాజు నయనా, ఆలయ ఇన్‌చార్జి ఈవో రామచంద్రారెడ్డి, చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

అరణియార్ రిజర్వాయర్‌లో పడి కృష్ణ జింక మృతి



పిచ్చాటూరు, మార్చి 23: పిచ్చాటూరు అరణియార్ రిజర్వాయర్‌లో పడి కృష్ణ జింక మృతి చెందింది. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. రాత్రిపూట వేటగాళ్ల బారిన పడకుండా తప్పించుకోవడానికి వచ్చి ప్రాజెక్టులో పడి చనిపోయి ఉండవచ్చని కొందరు చెబుతున్నారు. మరికొందరేమో వేసవి తాపంతో దాహం తీర్చుకోవడం కోసం వచ్చి ఉంటుందని అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

రేణిగుంట, మార్చి 23: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాస్ మహిళా జ్యోతి ట్రస్టీ సుబ్బరత్నమ్మ పిలుపునిచ్చారు. కరకంబాడి, ఇందిరానగర్ కార్యాలయాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను శనివారం రాస్ పొదుపు సంఘాల సభ్యులు నిర్వహించారు.

'కారుణ్య' ఉద్యోగం ఇప్పించండి

రైల్వే జీఎంకు బాధితురాలి వినతి


అర్జీని పరిశీలిస్తున్న జీఎం అరుణ్‌కుమార్

రేణిగుంట, మార్చి 23: కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించాలని రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌కు ఓ బాధితురాలు వినతిపత్రం అందజేశారు. శనివారం సాయంత్రం ఆయన తిరుపతి రైల్వేస్టేషన్ పరిశీలనకు వెళుతూ రేణిగుంట రైల్వే స్టేషన్‌లోదిగారు. ఈ సందర్భంగా తన భర్త రాజమణి ట్రాక్‌మేన్‌గా పనిచేస్తూ మరణించాడని, జీవనాధారం లేకుండా పోయిందని సుబ్బమ్మ మొరపెట్టుకున్నారు. విచారించి న్యాయం చేస్తామని జీఎం తెలిపారు. డీఆర్‌ఎం వినీత్‌సింగ్, రైల్వే పెన్షనర్ల అసోసియేషన్ నేత అసన్‌సాహెబ్, కార్యదర్శి జయంతికుమార్ తదితరులున్నారు.

రూ.కోట్ల ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా

ప్లాట్లు వేసి విక్రయించేస్తున్న వైసీపీ సర్పంచ్ !



ప్రైవేటు వెంచర్‌ని తలపిస్తున్న రోడ్లు, నిర్మించిన గదులు, విద్యుత్ కనెక్షన్లు, లైట్లు

రేణిగుంట, మార్చి 23: కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఓ వైసీపీ సర్పంచ్ దర్జాగా కబ్జా చేసి.. విక్రయించేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. రేణిగుంట మండలం కుర్రకాల్వ లెక్క దాఖలా 210/2బీ సర్వే నెంబరులో ఎకరా ఐదు సెంట్లపై ప్రభుత్వానికి ఓ రైతు మధ్య కేసు నడుస్తోంది. దీనికి ఆనుకుని పాక శాస్త్ర విశ్వవిద్యాలయం వెనుకన సర్వే నెంబరు 210/1ఏలో 2.82 ఎకరాలు, 210/1బీలో రెండెకరాల ప్రభుత్వ భూమిని ఓ వైసీపీ సర్పంచ్ ఆక్రమించడానికి గతంలో యత్నించారు. అప్పటి తహసీల్దారు శివప్రసాద్, వీఆర్వో బాబ్జి దీన్ని అడ్డుకున్నారు. ఆ తర్వాత ఏమైందో ఏమోకానీ ఈ 4.82 ఎకరాల్లో ప్రైవేటు వెంచర్‌ను తలపించేలా రోడ్లు వేసి, గదులు నిర్మించి, కరెంటు కనెక్షన్లు తీసుకుని లైట్లు అమర్చారు. ఇవన్నీ ఇలా ఉంటే.. తన పరిధి కాని పంచాయతీలో పెత్తనం చెలాయిస్తున్న ఈ సర్పంచ్ తాను కబ్జా చేసిన భూమి వద్దకు అధికారులెవరినీ రానీయకుండా అడ్డుకుంటున్నారని సమాచారం.

ఓ మహిళ సాయంతో విక్రయాలు

స్థానికంగా ఉన్న ఓ మహిళ సాయంతో ఒక్కో ప్లాటును రూ.12లక్షల చొప్పున వైసీపీ సర్పంచ్ విక్రయించేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విమానాశ్రయం పరిసరాల్లో ప్రభుత్వ భవిష్యత్తు అవసరాలకు విలువైన భూములను రిజర్వ్ చేసినా ప్రయోజనం లేకపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉల్లం'ఘనులు'






నవరత్న నిలయం- వెనుక వైపున, ప్రహరీపై రాజకీయ నేతల బొమ్మలు

శ్రీకాళహస్తి, మార్చి 23: శ్రీకాళహస్తిలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఉల్లంఘనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. రాజీవ్ నగర్ వద్ద పిచ్చాటూరు- శ్రీకాళహస్తి రహదారికి ఆనుకుని నవరత్న నిలయం నిర్మించిన విషయం తెలిసిందే. ఇక్కడ బహిరంగంగా రాజకీయ నేతల ఫొటోలు దర్శనమిస్తున్నాయి. అలాగే నవరత్న నిలయం వెనుక వైపున గేటుకు రాజకీయ నేతలు చిత్రాలతోపాటు వైసీపీ ఎన్నికల గుర్తు కూడా ఉంది. రాజీవ్‌నగర్‌లోనే పిచ్చాటూరు రహదారికి ఆనుకుని వైసీపీ నేతల బొమ్మలతో ఓ బంకు ఇటీవల వెలసింది. వీటికి ఎన్నికల కోడ్ అమలు కాదా అని జనం ప్రశ్నిస్తున్నారు.


రాజీవ్ నగర్ వద్ద వైసీపీ నేతల బొమ్మలతో ఉన్న బంకు



శిలాఫలకాలపై పేర్లు, బొమ్మలు

సత్యవేడు, మార్చి 23: ఎన్నికల కోడ్ వచ్చినా మండలంలో పలు చోట్ల రాజకీయ పార్టీ నేతల శిలాఫలకాలపై పేర్లు, బొమ్మలకు ముసుగు పడలేదు. సత్యవేడు పంచాయతీలో దళవాయి, అగ్రహారం వద్ద సిమెంటు రోడ్డు ప్రారంభోత్సవం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్నీ ఇలాగే వదిలేశారు.

టీడీపీలోకి పెరుగుతున్న వలసలు


టీడీపీలో చేరిన వారితో బొజ్జల సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, మార్చి 23: టీడీపీలోకి వైసీపీ నుంచి వలసలు ఆగడం లేదు. తొట్టంబేడు మండలంలోని జ్ఞానమ్మకండ్రిగ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, యువత సుమారుగా 50మందికిపైగా ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. టీడీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో.. కుమార్‌రెడ్డి, వంశీరెడ్డి, ఆర్ముగంరెడ్డి, మునిక్రిష్ణారెడ్డి, మురళిరెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, మురళి, వాసురెడ్డి, తిరుపాల్‌రెడ్డి, వింగారెడ్డి, విష్ణురెడ్డి, సదాశివరెడ్డి తదితరులున్నారు.

సీ-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

సత్యవేడు, మార్చి 23: సీ-విజిల్ యాప్‌ని సద్వినియోగం చేసుకుని ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు సహకరించాలని రిటర్నింగ్ అధికారి కె.పి.నరసింహులు కోరారు. యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఎన్నికల సిబ్బందితో కలిసి శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కోడ్ ఉల్లంఘటన జరిగినా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా, భయపెట్టినా సీ-విజిల్ యాప్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, వంద నిమిషాల్లోపే సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఏఆర్వో రామాంజనేయులు, ఎస్‌ఐవీరాంజనేయులు, డీటీ రవి చంద్రబాబు, ఎంపీడీవో చంద్రశేఖర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి


సత్యవేడులో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

వరదయ్యపాళెం, మార్చి 23: ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రాపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తరుణ్‌కుమార్, నాగార్జున, మురళి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడు: స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషాదేవి, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి ఎం.రమేష్, డీవైఎఫ్‌ఐ నాయకుడు మురళి, ఏఐఎస్‌ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేణిగుంట: ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలల్లో శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని నిర్వహించారు. సీపీఎం నాయకుడు ఓవీ రమణ, జేవీవీ మండల నాయకులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో అలరించిన హరికథా గానం



శ్రీసిటీ, మార్చి 23: టీటీడీ సౌజన్యంతో శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన శ్రీనివాస కల్యాణం హరికథా గానం భక్తులను అలరించింది. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన హరికథా కళాకారిణి మంజుల, వాయిద్య బృందం పురుషోత్తం(కీ బోర్డు), బుజ్జి(తబలా), శ్రీనివాసులు(శృతి), శ్రీసిటీ, పరిశ్రమల ఉద్యోగులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

స్వర్ణ రథంపై కరకంఠేశ్వరుడి విహారం


రథాన్ని లాగుతున్న భక్తులు

నగరి, మార్చి 23: నగరి పట్టణ పరిధిలోని కామాక్షి సమేత కరకంఠేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న పంగుణోత్తర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రథంపై స్వామి అమ్మవార్లను అధిష్ఠింపజేసి ఆలయ నిర్వాహకులు ముందుకు లాగి రథోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ హర హర అంటూ నామ స్మరణ చేయడంతో మాడవీధులు మార్మోగాయి. రథంపై మాడవీధుల్లోకి రాగా ప్రతి ఇంటి వద్ద భక్తులు స్వామిఅమ్మవార్లకు కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులిచ్చారు. మంగళవాయిద్యాలు, శివపురాణ పఠనం భక్తులను ఆకట్టుకున్నాయి. రథం విరాళదాతలు కోనేరు అమృతమ్మ, సుబ్రమణ్య మొదలియార్, ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం, భక్తులు పాల్గొన్నారు.



పిచ్చాటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో.. శ్రీకాళహస్తి రూరల్‌లో..

కేంద్ర బలగాల కవాతు

తొట్టంబేడు, మార్చి 23: శ్రీకాళహస్తి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఊరందూరు, విశాలక్ష్మినగర్, గుంటకిందపల్లి, జింగిలపాళెం గ్రామాల్లో రూరల్ సీఐ అజయ్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో శనివారం కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.

పిచ్చాటూరు: పోలీస్‌స్టేషన్ పరిధిలోని అడవికొడియం బేడు, కారూరు, ఎస్‌ఎస్‌బీ పేట గ్రామాల్లో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.

విజన్ ఉన్న నాయకుడే హీరో



హీరో పరిశ్రమకు భూమిపూజ చేస్తున్న చంద్రబాబు

- చంద్రబాబు దార్శనికతను తలచుకుంటున్న ప్రజలు
- హీరో మోటార్స్‌కు ఆరు వసంతాలు పూర్తి



సత్యవేడు, మార్చి 23: నాయకుడికి విజన్ ఉండాలనేందుకు సాక్ష్యం సత్యవేడు మండలం మాదనపాళెంలో నడుస్తున్న హీరో పరిశ్రమ. చంద్రబాబు దార్శనికతకు ప్రతిరూపంగా ఆరేళ్ల కిందట ఏర్పడ్డ హీరో మోటార్స్ పరిశ్రమ ప్రస్తుతం 5వేల మందికి ఉపాధి చూపుతోంది. నవ్యాంధ్ర ఏర్పడిన నూరు రోజుల్లోనే 'హీరో పరిశ్రమ'ను పట్టుబట్టి రాష్ట్రానికి తీసుకొచ్చారు చంద్రబాబు. ఆ తర్వాత కియా, అపోలో లాంటి ఎన్నో భారీ పరిశ్రమలు రాష్ట్రానికి క్యూకట్టాయి. అయితే ఇదంతా అలవోకగా ఏమీ జరగలేదని పాత రోజులను ఈ ప్రాంత ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. జగన్ పాలనలో జిల్లా నుంచి పరిశ్రమలు పరారైన తీరును తలచుకుంటున్నారు. చంద్రబాబుతో జగన్‌ను పోల్చుకుని ఒక్క ఛాన్స్ ఇచ్చి మోసపోయామని నిట్టూరుస్తున్నారు. 2014 సెప్టెంబర్ 15న అప్పటి టీడీపీ ప్రభుత్వం మాదనపాళెంలో 600 ఎకరాల భూమిని హీరో మోటార్స్ పరిశ్రమకు కేటాయించింది. 2018 మార్చి 23న పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే భూములను ఇవ్వడానికి రైతులు నిరాకరించారు. వాస్తవానికి ఈ భూములు గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి సంబంధించినవి. 2003లోనే ఈ భూములను ఏపీఐసీసీకి బదలాయించారు. శ్రీసిటీ ఏర్పాటుకు భూములు త్యాగం చేసిన రైతులు వీటిని చదును చేసుకుని సాగు చేసుకుంటున్నారు. తమకు తిండిపెట్టే భూములను వదులుకోబోమని తొలుత వారు పట్టుబట్టారు. అప్పటి కలెక్టర్ సిద్ధార్థజైన్, ప్రజాప్రతినిధులు రైతులను ఒప్పించారు. రూ.20లక్షలతో గ్రామస్తులకు నూతన ఆలయాన్ని నిర్మించారు. ఇక హీరో పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయనుకున్న సమయంలో ఈ భూములను గతంలో ప్రభుత్వం తమకిచ్చిందంటూ చెన్నైకి చెందిన ఐశ్వర్య సంస్థ కోర్టుకెక్కింది. దాదాపు నాలుగేళ్లు ఈ వివాదం కోర్టులో నలిగింది. ఓ దశలో పరిశ్రమను ఇతర రాష్ట్రానికి తరలించాలని హీరో సీఎండీ పవన్‌ముంజాల్ నిర్ణయానికొచ్చేశారు. దీంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. స్వయంగా పవన్ ముంజాల్ ఇంటికివెళ్లి వారికి ప్రభుత్వం తరఫున భరోసానిచ్చారు. నిర్ణయం మార్చుకుని ఏపీకి వచ్చేలా ఒప్పించారు. ఫలితంగా రూ.1600 కోట్ల పెట్టుబడితో మూడు దశల్లో నిర్మితమయిన హీరో ప్లాంట్ 2020లో పూర్తయి ఉత్పత్తిని ప్రారంభించింది. ఏటా 1.8మిలియన్ యూనిట్ల మోటార్ సైకిళ్లు, స్కూటర్ల తయారీ లక్ష్యంగా కార్యకలాపాలు జరుగుతున్నాయి.

రెజ్లింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



తిరుపతి(క్రీడలు), మార్చి 23: చిత్తూరులో 20, 21 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో తిరుపతి జిల్లా క్రీడాకారులు 15 పతకాలు కైవసం చేసుకున్నారు. నాయుడుపేట జెడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో వారిని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి శ్రీధర్ అభినందించారు. పతకాలు, ట్రోఫీలను అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లాకు 15 పతకాలు రావడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సురేష్, కార్యదరి రవి, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మరల్చడానికే ఖాతాల స్తంభన

కాంగ్రెస్ నేత మాంగాటి గోపాలరెడ్డి



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 23: ఎన్నికల బాండ్ల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే కాంగ్రెస్ ఖాతాలను బీజేపీ ప్రభుత్వం స్తంభింపజేసిందని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాంగాటి గోపాలరెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ తమకు వచ్చిన లాభాల్లో రూ.7.5 శాతం మాత్రమే రాజకీయ పార్టీలకు కంపెనీలు విరాళం ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అయితే రూ.10 కోట్ల పెట్టుబడితో నడిచే కంపెనీలు రూ.100 కోట్ల విరాళాల రూపంలో ఎలక్ట్రోల్ బాండ్లు కొన్నాయన్నారు. కార్పొరేట్ కంపెనీలకు బీజేపీ, వైసీపీ అనేక రకాలుగా సహాయం చేశాయనేది బహిరంగ రహస్యమన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 200 స్థానాలు కూడా దక్కే అవకాశం లేదని అన్నారు. కాంగ్రెస్ ఖాతాలను వెంటనే సరి చేయాలని డిమాండ్ చేశారు.

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

తిరుపతి(లీగల్), మార్చి 23: కొత్తచట్టాలపై న్యాయవాదులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని ఐదవ అదనపు జిల్లా జడ్జి జి.అన్వర్ బాషా కోరారు. శనివారం యూత్ హాస్టల్లో న్యాయవాద పరిషత్ రాష్ట్ర కార్యదర్శి వజ్రాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇండియన్ ఎవిడెన్స్‌యాక్ట్, ఏపీ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌లపై న్యాయమూర్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు టి.రామచంద్రుడు, సునీతరాణి, వాణిశ్రీ, న్యాయవాద పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బరాజుగుప్తా, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ బ్రహ్మానందరెడ్డి, న్యాయవాదులు నాగరాజు, నిరంజన్, సి.హెచ్.ఎం.ఎస్.రాజు, వై.సురేష్‌రాజు, వై.కె.మల్లీశ్వరి దేవి, ప్రియాంక, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు భవనాల నిర్మాణం



రైల్వేస్టేషన్‌లో భవనాలను పరిశీలిస్తున్న అరుణ్‌కుమార్‌జైన్

తిరుపతి సెంట్రల్, మార్చి 23: నిర్దేశిత సమయంలో ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ ఆదేశించారు. తిరుపతి పర్యటనలో భాగంగా ఆయన శనివారం తిరుపతి రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న నూతన భవనాల నిర్మాణాలను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం స్టేషన్‌లోని ప్లాట్‌ఫారాలు, ప్రధాన గేటు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డివిజన్ మేనేజర్ వినీత్‌సింగ్, సీనియర్ డీసీఎం మనోజ్, డాక్టర్ శ్రావణ్, నిర్మాణాల విభాగం సీఈ రామ్‌రాజు, స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి



నివాళి అర్పిస్తున్న వామపక్షాలు

తిరుపతి (ఆటోనగర్), మార్చి 23 : నగరంలోని ఓ ప్రధాన కూడలిలో భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని వామపక్షాల నాయకులు వందవాసి నాగరాజు, పి.మురళి కోరారు. భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం కులశేఖర ఆళ్వార్ మార్గంలో ఉన్న భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదుర్కొని ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకున్నారు. సీపీఎం నాయకులు సుబ్రహ్మణ్యం, జయచంద్ర, సాయిలక్ష్మి, వేణుగోపాల్, విశ్వనాథ్, పెంచులయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన ఆరణి ప్రచారం



స్థానికులతో మాట్లాడుతున్న ఆరణి శ్రీనివాసులు

తిరుపతి అర్బన్, మార్చి 23: టీడీపీ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం శనివారం కొనసాగింది. ఉదయం వాకింగ్ చేస్తూ జీవకోన వాకర్స్ అసోసియేషన్ సభ్యులను పలకరించి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం పలు డివిజన్‌లలో తిరుగుతూ స్థానికులను కలిశారు. ఉమ్మడి అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.తిరుపతిని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నివాసంలో మూడు పార్టీలకు చెందిన దిగువశ్రేణి నాయకులు ఆయన్ను కలసి ఘనంగా సన్మానించి, మద్దతు తెలిపారు.

శిలాఫలకానికి ముసుగుపడింది



తిరుపతి(వైద్యం), మార్చి 23: ఎస్వీ వైద్య కళాశాల ముఖద్వారం వద్దవున్న శిలాఫలకంలో రాజకీయ నాయకుల పేర్లు కనబడకుండా మూతవేశారు. శనివారం ఆంధ్రజ్యోతిలో 'వీటికి కోడ్ వర్తించదా' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన సంబంధిత విభాగం శిలాఫలకానికి ముసుగు వేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

స్వేచ్ఛాయుత ఎన్నికలకు సహకరించాలి

నేతలకు కలెక్టర్ విజ్ఞప్తి ● ఎన్నికల యాప్‌పై అవగాహన



రాజకీయ పార్టీల నేతల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి(కలెక్టరేట్), మార్చి 23: జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ రాజకీయ పక్షాలను కోరారు. శనివారం సాయంత్రం ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్, ఎన్నికల యాప్ తదితరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రీపోలింగ్‌కు తావులేకుండా చర్యలు చేపడతామన్నారు. ఓటరును ప్రలోభాలకు గురిచేయడం, భయపెట్టడం చేయకూడదని సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో, వాణిజ్య సంస్థల స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు, బ్యానర్లను అనుమతించమని తేల్చి చెప్పారు. ర్యాలీలు తప్పనిసరి అయితే సువిధ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు నుంచి నామినేషన్ల పర్వం ప్రారంభం వరకు చేసిన ఖర్చులన్నీ ఆయా పార్టీల ఖాతాల్లో నమోదు చేస్తామని, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం నుంచి అభ్యర్థి వ్యక్తిగత ఖాతాల్లో నమోదవుతుందని చెప్పారు. ఆర్వో అనుమతి లేకుండా బైక్ ర్యాలీ, ఇతర ర్యాలీలను నిర్వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీఆర్వో పెంచలకిషోర్, ఈఆర్వోలు ఆదితిసింగ్, కిరణ్ కుమార్, రవిశంకర్‌రెడ్డి, నిషాంత్‌రెడ్డి, చంద్రముని, పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

జిల్లాలో నిఘా పటిష్టం

- అదనంగా 6 ప్లటూన్ల బలగాల రాక
- తిరుపతి, చంద్రగిరిపై ప్రత్యేక నిఘా



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

తిరుపతి క్రైం, మార్చి 23 : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం జిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేసింది. కేంద్ర పారా మిలటరీ బలగాలు తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, నాయుడుపేటను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. తిరుపతి, చంద్రగిరి నియోజక వర్గాల్లోని సమస్యాత్మక ప్రాంతాల్లో మఫ్టీ నిఘా పెంచారు. ఇప్పటికే బీఎస్ఎఫ్ దళాలు ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నాయి. మరోవైపు ఆరు ప్లటూన్ల సీఆర్‌పీఎఫ్ ఏపీఎస్పీ, ఆక్టోపస్ దళాలు జిల్లాకు రానున్నాయి. జిల్లాలోని సమస్యాత్మక పోలింగు కేంద్రాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తిరుపతి నియోజకవర్గంలో 86, చంద్రగిరి 177, సూళ్లూరుపేట 90, వెంకటగిరి 32, గూడూరు 108, సత్యవేడు 72, శ్రీకాళహస్తిలో 80 సమస్యాత్మక కేంద్రాలను ఎన్నికల సంఘం గుర్తించింది. వీటిల్లో రౌడీ షీటర్లు, అనుమానితులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇస్తున్నారు. లైసెన్స్ ఆయుధాలను స్వాధీనం చేసుకుంటున్నారు. నగదు, మద్యం, కానుకల పంపిణీపై దృష్టి సారిస్తున్నారు. వాటి కట్టడికి ప్రత్యేక స్క్వాడ్ ఏర్పాటు చేస్తున్నారు.

శాంతియుత ఎన్నికలే లక్ష్యం

శాంతియుత ఎన్నికలే ప్రధాన లక్ష్యమని తిరుపతి వెస్ట్ సీఐ నాయక్ పేర్కొన్నారు. శనివారం పసుపర్తి సూపర్ మార్కెట్ నుంచి గాలివీధి, పరసాల వీధి, చిన్న బజారు వీధి, టి.కె.స్ట్రీట్, పూల వీధి, కర్నాల వీధి, ఎస్‌బీఐ బ్యాంకు ప్రాంతాల్లో సీఐ, బీఎస్ఎఫ్ కమాండెంట్ నేతృత్వంలో పోలీసు కవాతు నిర్వహించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటువేసి పోలీసులకు సహకరించాలన్నారు.



కూడలి, వేగ నిరోధకాలు లేని సామవాయి, కులశేఖర ఆళ్వార్ మార్గాలు

మాస్టర్‌ప్లాన్ రోడ్లలో భద్రతా ప్రమాణాలేవి?



తిరుపతి(కొర్లగుంట), మార్చి 23: నగరంలో నూతనంగా నిర్మించిన మాస్టర్‌ప్లాన్ రోడ్లను భద్రతా ప్రమాణాలు పాటించలేదు. రూ.20కోట్లతో నిర్మించిన కులశేఖర ఆళ్వార్, గోదాదేవి మార్గాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుంది. సూచిక బోర్డులు, వేగ నిరోధకాలు, నైట్‌లైట్స్, పైకప్పు బల్లలతో కూడిన స్టాపింగ్‌లు చూద్దామన్నా కనిపించడంలేదని వాహనదారులు అంటున్నారు. ప్రధానంగా సామవాయి రోడ్డు, అన్నమయ్య మార్గ్, కులశేఖర ఆళ్వార్ మార్గాలు కలిసే ప్రాంతంలో కూడలి, వేగనిరోధకాలు లేకపోవడం ప్రమాదకరంగా ఉన్నట్లు చెబుతున్నారు. కుర్రకారు బైకుల్లో వేగంగా వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. తక్షణమే ఆ ప్రాంతంలో కూడలితోపాటు అన్ని వైపులా వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కుయ్యో..మొర్రో..!

- మూలనపడ్డ 108 వాహనాలు
- జిల్లాలో పదికిపైగా మరమ్మతులకు గురైన వైనం
- అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రుల అవస్థలు



తిరుపతి 108 కార్యాలయం ముందు నిరుపయోగంగా ఉన్న వాహనాలు

తిరుపతి(వైద్యం), మార్చి 23 : అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రులకు తీసుకువెళ్లే 108 వాహనాలకు జబ్బు చేసింది. జిల్లాలో పదికి పైగా వాహనాలు మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. ఈ క్రమంలో కొన్ని మండలాల్లో అత్యవసర సేవలు అందక పలువురు మృత్యువాతపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 108 వాహనాలు 41 ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతను అరబిందో ఎమర్జెన్సీ సర్వీసెస్ చూస్తోంది. వీటి నిర్వహణ నిమిత్తం కొత్త వాహనాలకు రూ.2.20 లక్షలు, పాత వాహనాలకు రూ.1.85 లక్షల చొప్పున నెలకు రూ.85 లక్షలకు పైగా ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉండడంతో సేవలు సరిగా అందడం లేదన్న విమర్శలున్నాయి.

● సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో 108 వాహనాలు కొన్ని రోజుల క్రితం మరమ్మతులకు గురయ్యాయి. ఈ మండలాల మీదుగా జాతీయ రహదారి ఉండటంతో సగటున రోజుకు 5-7 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. 108 వాహనాలు అందుబాటులో లేకపోవడంతో జాతీయ రహదారి వారి అంబులెన్సులు లేదా ప్రైవేటు వాటిపై ఆధారపడాల్సి వస్తోంది. ఒక్కోసారి అవి అందుబాటులో లేకపోవడంతో జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. సత్యవేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

● తిరుపతి పరిధిలో నాలుగు, గూడూరు పరిధిలో రెండు వాహనాలు అందుబాటులో ఉండాల్సి ఉన్నా ఒకటి రెండింటితో సరిపెట్టేస్తున్నారు. తిరుపతిలోని 108 కార్యాలయం ముందు కొన్ని రోజులుగా దాదాపు నాలుగు వాహనాలు మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్నా పట్టించుకునే వారులేరు.

అందుబాటులోకి తీసుకువస్తాం..

కొన్ని వాహనాలు మరమ్మతులకు గురైన విషయం మా దృష్టికి వచ్చింది. మరమ్మతులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించాం. సత్యవేడు, బీఎన్‌కండ్రిగ, దొరవారిసత్రం మండలాల పరిధిలో మరమ్మతుకు గురైన వాటి స్థానంలో బ్యాకప్ వాహనాన్ని ఉపయోగిస్తున్నాం. అది సరిపోకపోతే నెల్లూరు నుంచి తీసుకువచ్చి సర్దుబాటు చేస్తున్నాం. సూళ్లూరుపేటలో ఉన్న వాహనానికి మరమ్మతులు చేయిస్తున్నాం. ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తుంది.

- శివరాకేష్, జోనల్ మేనేజరు, అరబిందో ఎమర్జెన్సీ సర్వీసెస్

రాష్ట్రంలో రాముడి పాలన వస్తుంది

మాజీ ఎంపీ సీఎం రమేష్



తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): త్వరలో రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రాముడి పాలన వస్తుందని రాజ్యసభ మాజీ సభ్యుడు సీఎం రమేష్ అన్నారు. తిరుమల శ్రీవారిని శనివారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అనకాపల్లి నుంచి తనకు అవకాశమివ్వాలని బీజేపీని కోరానన్నారు. ఈ క్రమంలోనే స్వామి ఆశీస్సుల కోసం వచ్చానన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలంటే డబుల్ ఇంజన్ పాలన రావాలన్నారు. మోదీ ఆశీస్సులతో ఏపీ బాగుపడాలని శ్రీవారికి మొక్కుకున్నట్టు చెప్పారు. ఇక్కడి నుంచి వెళ్లిన తర్వాత ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానన్నారు. ఇక, బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తు విజయవంతమవుతుందని ఓ ప్రశ్నకు బదులుగా చెప్పారు. రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దించాలనే నిశ్చయంతో ప్రజలు ఉన్నారన్నారు.

శ్రీవారి సేవలో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం



అరుణ్‌కుమార్ జైన్ - సందీప్ మాధవ్

తిరుమల, మార్చి 23 (ఆంధ్రజ్యోతి) : సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలవిరాట్టును దర్శించుకున్నారు. అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. జీఎంతోపాటు గుంతకల్ డీఆర్‌ఎం వినీత్ సింగ్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు సినీ హీరో సందీప్ మాధవ్ శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మహతి' అనే చిత్రంలో మంచి పాత్రలో నటిస్తున్నట్టు తెలిపారు. త్వరలో 'మ్యాజిక్ మష్రూమ్' అనే చిత్రం అభిమానుల ముందుకు రానున్నట్టు తెలిపారు.

త్వరలో బీఎస్‌ఎన్‌ఎల్ 4జీ సేవలు

తిరుపతి, సెంట్రల్ మార్చి 23: బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మరో మూడు నెలల్లో 4జీ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి జిల్లా అధికారులు కృషి చేస్తున్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో విదేశీ పరిజ్ఞానంతో ఇప్పటికే 4జీ సేవలు అందుతున్నాయి. మేకిన్ ఇండియాలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో 4జీ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. జిల్లావ్యాప్తంగా 406 టవర్ల ద్వారా 4జీ సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నాలుగేళ్ల నుంచి మదనపల్లి, చిత్తూరు, పీలేరు, పుంగనూరు, పలమనేరు, కలికిరి, పాకాల కేంద్రాల నుంచి విదేశీ పరిజ్ఞానంతో 4జీ సేవలు అందుబాటులో ఉన్నాయి. తిరుపతి నగరంలోనూ వెంటనే అందిస్తామని చెప్పినా నేటికీ అమలు కాలేదు. స్వదేశీ పరిజ్ఞానంతో మరో వారంలో తిరుపతికి సేవలు అందుతాయి.

రుయాలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

తిరుపతి (నేరవిభాగం), మార్చి 23 : రుయాస్పత్రి ప్రాంగణంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఆయన వయస్సు 40 సంవత్సరాలు ఉంటుంది. అనారోగ్యంతో మృతి చెందినట్లు వైద్యులు చెబుతున్నారు. వివరాలు తెలిసిన వారు 9440796750కు ఫోన్ చేయాలని తిరుపతి వెస్ట్ స్టేషన్ సీఐ నాయక్ కోరారు.

సీబీఎస్ దుకాణాల్లో

భద్రతా ప్రమాణాలు గాలికి!



సీబీఎస్‌లోని దుకాణ సముదాయం



తిరుపతి(ఆర్టీసీ), మార్చి 23 : సెంట్రల్ బస్టేషన్‌లోని దుకాణాల్లో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారు. ఇక్కడ దాదాపు 120 దుకాణాలున్నాయి. ఫైర్‌సేఫ్టీ గన్, వేర్వేరుగా విద్యుత్ తీగల జంక్షన్ బాక్సులు, బల్బులకు దూరంగా కాగితపు పొట్లాలు ఉండాలి. కిరోసిన్, పెట్రోల్, పేలుడు పదార్థాలు, సిగరెట్లు, బీడీలు, అగ్గిపెట్టె, హోటల్స్ అయితే మంటలు వెలువడే వస్తువులను దూరంగా ఉంచాలి. ఇలాంటి జాగ్రత్తలేవీపాటించడంలేదు. ప్రతి దుకాణంలోనూ ఎటుచూసినా కరెంట్ ప్లగ్గులు, మీటర్లు, విద్యుత్ తీగలు, జంక్షన్ బాక్సులు, వాటిపైనే ప్లాస్టిక్ కవర్లతో కూడిన తినుబండారాలు పెట్టడం ఆందోళన కలిగిస్తోంది. ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

షార్ కాలనీలో చోరీ

24 సవర్ల బంగారు ఆభరణాల అపహరణ



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, సీఐ

సూళ్లూరుపేట, మార్చి 23: శ్రీహరికోట సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్‌లోని పేస్-2లో కాలనీలో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శ్రీహరికోట పోలీసుల కథనం మేరకు... కాలనీలోని 327 నంబరు ఇంట్లో నివాసం ఉంటున్న నిర్మల షార్ ఆస్పత్రిలో హెడ్ నర్సుగా పనిచేస్తున్నారు. ఈనెల 18న కుటుంబ సభ్యులతో కలసి తన స్వస్థలమైన రాజమండ్రికి వెళ్లారు. శనివారం మధ్యాహ్నం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తలుపు తీసి ఉంది. లోపల ఉన్న వస్తువులు చిందరవందరంగా ఉండడంతో పాటు బీరువా తీసి ఉన్న 24 సవర్ల బంగారు ఆభరణాలు కనిపించలేదు. చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శ్రీహరికోట ఎస్ఐ రఘునాథ్ సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని చోరీ జరిగిన ఇంటి పరిశీలించి బాధితులను విచారించారు. నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసులరెడ్డి, సూళ్లూరుపేట సీఐ మధుబాబు కూడా వచ్చి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు వారాల క్రితం సూళ్లూరుపేటలోని షార్ ఉద్యోగులు ఉండే డీవోఎస్, డీఆర్‌డీఎల్ కాలనీల్లో మూడు ఇళ్లలో చోరీ జరిగింది. అత్యంత భద్రత ఉండే శ్రీహరికోట లోపల కాలనీల్లో చోరీ జరగడం నిఘా వైఫల్యమేనని తెలుస్తోంది.

ఆర్‌వోలకు ప్రత్యేక మెజిస్టీరియల్ అధికారాలు

అమరావతి, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరగనున్న 2024 లోక్‌సభ, శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న రిటర్నింగ్ అధికారులకు (ఆర్‌వోలు) ప్రత్యేక మెజిస్టీరియల్ అధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెక్టార్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకు మెజిస్టీరియల్ అధికారాలు కల్పించింది. స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలకు స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ అధికారాలు కల్పించింది. ఎంసీసీ బృందాలకు కూడా అధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు న్యాయశాఖ గెజిట్‌ను విడుదల చేసింది.

జూన్ వరకు వేసవి అత్యవసర ప్రణాళిక: సీఎస్

అమరావతి, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): జూన్ నెలాఖరు వరకు వేసవి అత్యవసర ప్రణాళిక అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మంచినీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై శనివారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1000 కోట్లు విడుదల చేశామన్నారు. ఈ నిధులతో వివిధ తాగునాటి పథకాల నిర్వహణ, నీటి ఎద్దడి గల ఆవాసాలకు ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. రానున్న మూడు నెలలు రాష్ట్రంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడడంతోపాటు కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా తగిన పనులు కల్పించాలన్నారు. ఒక్కో కుటుంబానికి 100 రోజుల పని దినాల కల్పన లక్ష్యాన్ని అధికమించాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా, ఉపాధి పనులు విధులు నిర్వహించే అధికారులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కలెక్టర్లకు సీఎస్ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే పొన్నాడను అడ్డుకున్న మహిళలు

తాళ్లరేవు, మార్చి 23: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముమ్మిడివరం వైసీపీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీశ్‌కుమార్‌ను మహిళలు అడ్డుకున్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలను స్థానికులకే ఇవ్వాలని లబ్ధిదారులు 47రోజులుగా నిరసన దీక్షలు చేసినా ఎమ్మెల్యే గానీ, వైసీపీ నేతలు గానీ పట్టించుకోలేదని.. ఇప్పుడు ఓట్లు కావాల్సి వచ్చాయా అని ఎమ్మెల్యేపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామంలో ఇళ్ల స్థలాలు ఎవరికో ఇచ్చి మమ్మల్ని ఓట్లు అడగడం ఎందుకని నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే నీళ్లు నమిలి లబ్ధిదారులకు ఏమీ చెప్పలేక మెల్లగా జారుకున్నారు.

మావోయిస్టు డిప్యూటీ కమాండర్ లొంగుబాటు

ఎటపాక, మార్చి 23: మావోయిస్టు పార్టీకి చెందిన కిష్టారం ఏరియా కమిటీ డిప్యూటీ కమాండర్ మడివి ఊరలు అలియాస్ ఊర శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓఎస్డీ కె.మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ రాహుల్ మీనా వివరాలు వెల్లడించారు. ఛత్తీసగఢ్‌లోని కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధి సాకిలేరు గ్రామానికి చెందిన ఊర మావోయిస్టు పార్టీలో 18 ఏళ్లుగా పని చేస్తున్నట్లు చెప్పారు. 2006లో దర్భగుడా గ్రామంలో ఇద్దరు, 2007లో చీకకొరుగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు సల్వా జుడుం సానుభూతిపరులను హత్య చేసిన ఘటనల్లో ఊర పాల్గొన్నాడని పేర్కొన్నారు. అలాగే 2006లో జెజ్జి పోలీస్ స్టేషన్ పరిధి కొత్తచెరువు గ్రామంతో పాటు కుంట పీఎస్ పరిధిలో అప్పటి కుంట ఏరియా కమిటీ ఇన్‌చార్జ్ దేవ డీవీసీఎం ఆధ్వర్యంలో జరిపిన ఐఈడీ పేలుడు ఘటనల్లోనూ ఊర హస్తం ఉందని వివరించారు. ఆ రెండు ఘటనల్లో మొత్తం 21 మంది సీఆర్‌పీఎఫ్ కమాండోలు మృతిచెందినట్లు చెప్పారు. జనజీవన స్రవంతిలో కలిసిన ఊరకు రూ.4 లక్షల రివార్డుతో పాటు ప్రభుత్వం నుంచి సౌకర్యాలు కల్పిస్తామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

ఏపీఈఏపీ పీజీ సెట్ నోటిఫికేషన్ విడుదల

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మార్చి 23: ఏపీ ఇంజనీరింగ్-ఫార్మసీ(ఏపీఈఏపీ) పీజీ సెట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. దరఖాస్తుకు ఏప్రిల్ 20 వ తేదీ గడువు అని, మే 29వ తేదీ నుంచి ప్రవేశ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఏపీసీహెచ్‌ఈ.ఏపీ.గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్‌లో సమగ్ర వివరాలు పొందుపర్చినట్టు చెప్పారు. కార్యక్రమంలో కన్వీనర్ రమాశ్రీ, రిజిస్ట్రార్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'మణిపాల్'లో గవర్నర్‌కు వైద్యపరీక్షలు



మణిపాల్ ఆస్పత్రికి విచ్చేస్తున్న అబ్దుల్ నజీర్

తాడేపల్లి టౌన్, మార్చి 23 : ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం శనివారం సాయంత్రం తాడేపల్లిలోని మణిపాల్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. పరీక్షించిన వైద్యులు ఆయనకు ఎండోస్కోపీ టెస్టులు నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది. ఆదివారం ఉదయం సంబంధిత టెస్టులు నిర్వహించనున్నట్లు మణిపాల్ ప్రతినిధులు తెలిపారు.

ఉదయగిరి టికెట్ కోసం 30 కోట్లు అడిగారు!

▸▸ విజయసాయిపై మాజీ ఎమ్మెల్యే వంటేరు ఆరోపణ

జలదంకి, మార్చి 23: 'వైసీపీ తరఫున ఉదయగిరి అసెంబ్లీ టికెట్ అడిగేందుకు విజయసాయిరెడ్డి వద్దకు వెళితే రూ.30 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు' అని టీడీపీ నేత, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నెల్లూరు జిల్లా జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో శనివారం వంటేరు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి తాను రూ.7 కోట్లు తీసుకుని టీడీపీలో చేరానని ఆరోపించడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడుతూ... 'విజయసాయీ... నా 30 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఒక్క పైసా అవినీతికి పాల్పడ్డానని నిరూపించగలవా!? నేను అవినీతికి పాల్పడలేదని కాణిపాకం వినాయకుడి సన్నిధిలో ప్రమాణం చేస్తా. అదే విజయసాయి ఎక్కడా అవినీతికి పాల్పడలేదని జగన్‌పై ప్రమాణం చేస్తే చాలు. పదేళ్ల క్రితం నేను వైసీపీలో చేరినప్పుడు ఎంత డబ్బు ఇచ్చారు? నాకు నేనే టీడీపీలో చేరాను. ఇకనైనా విజయసాయి అవాస్తవ ఆరోపణలు మాని, రాజకీయం చేయాలి' అని హితవు పలికారు. సమావేశంలో బ్రాహ్మణక్రాక సర్పంచ్ సుధాకర్, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఉల్లి ఎగుమతిపై నిరవధిక నిషేధం

ముంబై, మార్చి 23: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులపై నిరవధిక నిషేధాన్ని విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మూడవ దఫా రాజ్యాధికారాన్ని చేపట్టాలని ఉవ్విళ్లూరుతున్న మోదీ ప్రభుత్వం గత ఏడాది డిసెంబరులోనే ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని విధించింది. మార్కెట్‌లో ధరల పెరుగుదలను అడ్డుకోవడానికి విధించిన ఈ నిషేధం మార్చి 31తో ముగియనుంది. శుక్రవారం పొద్దుపోయిన తరువాత కేంద్రం ఉల్లి నిషేధాన్ని నిరవధికంగా పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలోనే అత్యధికంగా ఉల్లిపాయను పండించేది మహారాష్ట్ర. కొత్త పంట మార్కెట్‌లోకి వస్తున్న నేపథ్యంలో ముంబయి హోల్‌సేల్ మార్కెట్‌లో డిసెంబరులో క్వింటా రూ.4,500 ధర పలికిన ఉల్లి నేడు రూ.1,400కు పడిపోయింది. కాగా, 2023, మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 25 లక్షల టన్నుల ఉల్లిని ఇండియా ఎగుమతి చేసింది.

మైపాడు బీచ్ రిసార్ట్స్ లీజు ఉత్తర్వులు రద్దు చేయాలి

▸▸ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సీపీఐ రామకృష్ణ లేఖ

అమరావతి, మార్చి 23(ఆంధ్రజ్యోతి):నెల్లూరు జిల్లా మైపాడు బీచ్ రిసార్ట్స్‌లోని భవనాలు, స్థిర, చరాస్తుల నిర్వహణను 'అఫ్‌హోం హోటల్స్ అండ్ రిసార్ట్స్'కు లీజుకిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్‌కుమార్ మీనాకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ)కి చెందిన ఈ రిసార్ట్స్‌ను లీజుకిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఈ నెల 16న ఏపీటీడీసీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పేరుతో హడావుడిగా ఉత్తర్వులు విడుదల చేశారని, ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

విశాఖ పర్యటన మరిచిపోలేని అనుభూతి

▸▸ అమెరికా యుద్ధనౌక సిబ్బంది

విశాఖపట్నం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పర్యటన మరిచిపోలేని అనుభూతిని కలిగించిందని అమెరికా నేవీ అధికారులు తెలిపారు. భారత్ నౌకాదళంతో కలిసి టైగర్ ట్రయంఫ్-24 విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చిన వారు శనివారం విలేకరులతో మాట్లాడారు. వారి నౌక యుఎస్ఎస్ సోమర్‌సెట్ గురించి సర్ఫేస్ వార్‌ఫేర్ ఆఫీసర్ బ్రెంజిక్ వివరించారు. డజన్ల కొద్దీ మిలటరీ వాహనాలను తరలించే శక్తి ఆ నౌకకు ఉందన్నారు. ఇది ఉభయచర వాహనాలను చేరవేస్తుందని, వేయి మంది సెయలర్లకు ఏర్పాట్లు ఉన్నాయన్నారు. బోట్లకు రిపేర్లు చేసేందుకు వర్క్‌షాపు కూడా ఉందన్నారు. హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు ల్యాండింగ్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. ఇక్కడ భారత నౌకాదళంతో గడిపిన సమయం ఎంతో విలువైనదని, వారి నుంచి అనేకం తెలుసుకున్నామని సంతోషం వ్యక్తంచేశారు.



అమెరికా యుద్ధ నౌక

ఉన్నత విద్య.. మిథ్య!

▸▸ ఇంటర్ తర్వాత ఆపేస్తున్న విద్యార్థులు

▸▸ జగన్ పాలనలో లక్షల మంది చదువుకు దూరం

▸▸ 2020-21, 2021-22ల్లో లక్ష మందికి పైనే

▸▸ ఆల్ పాస్‌ను సాకుగా చూపిస్తున్న ప్రభుత్వం

▸▸ అందరూ పాసైతే ఉన్నతవిద్య చదవకూడదా?

▸▸ 2022-23లోనూ 22వేల మంది డ్రాపవుట్

▸▸ అయినా విద్యాభివృద్ధి అంటూ జగన్ గొప్పలు

(అమరావతి - ఆంధ్రజ్యోతి)



"వైసీపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. విద్యారంగాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దాం. రాష్ట్రంలో చదువు మానేసే విద్యార్థే లేడు.." ఇలా బహిరంగ వేదికలపై ముఖ్యమంత్రి జగన్ చెప్పే మాటలు చూస్తే కోటలు దాటుతాయి. కానీ, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు మాత్రం ఉన్నత విద్య చదివేందుకు కాలేజీల గేటు దాటడం లేదు. రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు పరిస్థితులు అనుకూలించడం లేదని వేలాది మంది విద్యార్థులు అక్కడితోనే ఆగిపోతున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మారిన విధానాలు విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నాయి. విద్యా దీవెన నగదు సకాలంలో విడుదల చేయకపోవడం పేద విద్యార్థులకు శాపంగా మారింది. హడావిడిగా సింగిల్ మేజర్ డిగ్రీ ప్రవేశపెట్టిన ఉన్నత విద్యామండలి, దానిపై అవగాహన కల్పించడంలో నూరు శాతం విఫలమైంది. అసలు ఏ కోర్సు ఎక్కడుంది? ఏది చదవాలి? అన్నదానిపై కనీస అవగాహన విద్యార్థులకు లేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా జగన్ పాలనలో ఏటా వేలాది మంది ఇంటర్ తర్వాత చదువు ఆపేస్తున్నారు. 2020-21, 2021-22 విద్యా సంవత్సరాల్లో అయితే ఏటా లక్ష మందికి పైగా ఇంటర్ పూర్తయిన విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లకుండా ఆగిపోయారు.

ఉన్నత విద్యలో చేరుతున్న వారి వివరాలు

విద్యా సంవత్సరం	ఇంటర్ చదివినవారు	ఉన్నత విద్యలో చేరినవారు	చదువు ఆపేసినవారు
2019-20	3,97,494	3,50,540	46954
2020-21	4,99,127	3,97,303	1,01,824
2021-22	5,20,903	4,02,601	1,18,302
2022-23	3,37,987	3,15,600	22387

ఉన్నత విద్యలో ఎంతమంది..?

2022-23 విద్యా సంవత్సరంలో 3,37,987 మంది ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఇంజనీరింగ్‌లో 1.2లక్షల మంది, ఫార్మసీలో 12వేలు, అగ్రికల్చర్ కోర్సుల్లో 5వేలు, మెడికల్, నర్సింగ్‌లో 15వేలు, డిగ్రీలో 1.48లక్షలు, జాతీయ విద్యా సంస్థల్లో 5,600 మంది చేరారని, 10వేల మంది ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారని ఉన్నత విద్యామండలి తాజా నివేదిక వెల్లడించింది. అంటే.. 22,387 మంది ఇంటర్ తర్వాత చదువులు ఆపేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో 46,954 మంది ఉన్నత విద్యకు వెళ్లకుండా ఆగిపోయారు. 2020-21లో 1,01,824 మంది, 2021-22లో 1,18,302 మంది ఇంటర్‌తోనే ఆపేశారు. 2019-20, 2020-21 విద్యా సంవత్సరాల్లో కొవిడ్ కారణంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించకుండా ఆల్ పాస్ చేశారని, అందుకే ఆ సంవత్సరాల్లో ఎక్కువ మంది డ్రాపౌట్ అయ్యారని విద్యా మండలి సాకులు చెబుతోంది. వాస్తవానికి ప్రభుత్వం అందరినీ ఆల్ పాస్ చేసినప్పుడు ఇంకా ఎక్కువ మంది ఉన్నత విద్యా కోర్సుల్లో చేరాలి. కానీ అందుకు విరుద్ధంగా లక్షల మంది డ్రాపౌట్ అయ్యారు. కాగా అంతకముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018-19 విద్యా సంవత్సరంలో 81,813 మంది ఇంటర్ వరకే చదివారని నివేదిక చెబుతోంది. ఆ తర్వాత సీఎం జగన్ విద్యారంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దినప్పుడు ఉన్నత విద్య చదివే వారి సంఖ్య ఎందుకు పెరగలేదనేది మాత్రం చెప్పడం లేదు.

వలసలపైనా అబద్ధాలే

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్నత విద్య కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరిగిపోయింది. గతంతో పోలిస్తే ఏటా తెలంగాణ ఎంసెట్ రాసేవారి సంఖ్య పెరిగింది. రెండేళ్ల నుంచి ఏటా 40వేల మంది చొప్పున ఏపీ విద్యార్థులు టీఎస్-ఎంసెట్ రాస్తున్నారు. వారితో పాటు మేనేజ్‌మెంట్ కోటాలోనూ భారీగా ఏపీ విద్యార్థులు అక్కడి కాలేజీల్లో చేరుతున్నారు. తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు విద్యార్థులు వలస వెళ్తున్నారు. కానీ 10వేల మంది మాత్రమే ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నట్లు ఉన్నత విద్యామండలి సొంత లెక్కలు వేసింది. 2018-19 నుంచి 2022-23 వరకు ఏటా 10వేల మంది వలస వెళ్తున్నట్లు లెక్కలు వేసింది. అప్పటితో పోలిస్తే ఇటీవల వలస వెళ్లేవారి సంఖ్య పెరిగినా తక్కువగా చూపించే ప్రయత్నం చేస్తోంది.

డిగ్రీ అడ్మిషన్లు ఢమాల్

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ చదివిన విద్యార్థుల్లో ఎక్కువ మంది సాధారణ డిగ్రీ కోర్సులు చదువుతుంటారు. కానీ జగన్ ప్రభుత్వంలో డిగ్రీ అడ్మిషన్లు దారుణంగా పడిపోయాయి. డిగ్రీ కోర్సుల్లో... 2018-19లో 1,94,388 మంది, 2019-20లో 2,17,217 మంది, 2020-21లో 2,57,584 మంది, 2021-22లో 2,47,666 మంది చేరారు. కానీ 2022-23లో ఒక్కసారిగా లక్ష మంది డిగ్రీ కోర్సులకు దూరమయ్యారు. ఆ సంవత్సరంలో 1.48లక్షల మంది మాత్రమే డిగ్రీలో చేరారు. పోనీ బదులుగా ఇంజనీరింగ్‌లో చేరినవారి సంఖ్య విపరీతంగా పెరిగిందా అంటే అదీ లేదు. నాలుగేళ్ల డిగ్రీ విధానం, ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభించిన ఉన్నత విద్యామండలి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించలేకపోయింది. ఇక ఈ విద్యా సంవత్సరంలోనూ డిగ్రీ అడ్మిషన్లు 1.5లక్షలు దాటలేదు. ఈ ఏడాది సింగిల్ మేజర్ డిగ్రీ విధానం ప్రవేశపెట్టిన విద్యామండలి దానిపై ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని చెప్పి వదిలేసింది. వాస్తవానికి జాతీయ విద్యా విధానంలో ఉన్న సింగిల్ మేజర్ డిగ్రీని వెంటనే అమలుచేయాలని నిబంధనలు లేకపోయినా, మేమే ముందు చేశాం అనే గొప్ప కోసం పిల్లలకు అర్థం కాకపోయినా హడావిడిగా అమలుచేసింది.



ఐఎన్ఎస్ సుమిత్ర సిబ్బందికి జ్ఞాపిక అందజేస్తున్న నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్

విశాఖలో నేవీ చీఫ్ వీడ్కోలు పర్యటన

విశాఖపట్నం, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): భారత నౌకాదళం చీఫ్ అడ్మిరల్ హరికుమార్ త్వరలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో మూడు రోజుల వీడ్కోలు పర్యటనకు విశాఖపట్నం వచ్చారు. తూర్పు నౌకాదళంలో అన్ని యూనిట్లను సందర్శించి, సమీక్షించారు. యుద్ధనౌకలు, యుద్ధ విమానాలను సందర్శించి అక్కడే అధికారులతో పలు అంశాలపై చర్చించారు. సముద్రిక ఆడిటోరియంలో అధికారులతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. డిఫెన్స్ సెక్యూరిటీ దళానికి నౌశక్తి నగర్‌లో ప్రత్యేకంగా నిర్మించిన 492 గదుల నిర్మాణం 'వీరం'ను ప్రారంభించారు. అరేబియా మధ్యధరా సముద్రంలో సముద్రపు దొంగల దాడులను తిప్పికొట్టడంలో చురుకైన పాత్ర పోషించిన ఐఎన్ఎస్ సుమిత్రకు ప్రత్యేక పురస్కారం అందించారు.

తులసిరెడ్డితో సునీత భేటీ

వేంపల్లె, మార్చి 23: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డిని వైఎస్ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి కలిశారు. సుమారు అరగంటకు పైగా చర్చించారు. కడప పార్లమెంట్‌కు షర్మిల బరిలో ఉంటారని ప్రచారం సాగుతోంది. పులివెందుల ఎమ్మెల్యే స్థానంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వీరు భేటీ కావడం చర్చనీయాంశమైంది. అనంతరం తులసిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సునీత దంపతులు తనను మర్యాదపూర్వకంగా కలిశారని చెప్పారు.

27 వరకు సీమలో వేడి వాతావరణం

విశాఖపట్నం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): మూడు వారాల నుంచి ఎండలతో రాయలసీమ మండిపోతోంది. శనివారం దేశంలోనే అత్యధికంగా అనంతపురంలో 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈనెల 27 వరకు ఎండ వేడి, ఉక్కపోత కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా శనివారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో వాతావరణం పొడిగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

ఏపీ బీజేపీ జాబితా రెడీ!

▸▸ ఐదో జాబితాలో 6 ఎంపీ అభ్యర్థుల పేర్లు ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): టీడీపీ, జనసేనతో పొత్తులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పోటీ చేస్తున్న 10 అసెంబ్లీ, ఆరు లోక్‌సభ సీట్లకు అభ్యర్థుల ఎంపికపై బీజేపీ ఓ స్పష్టతకు వచ్చినట్టు తెలిసింది. శనివారం ఢిల్లీలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, సోము వీర్రాజు... ఆ పార్టీ ఏపీ ఎన్నికల ఇన్‌చార్జులు అరుణ్ సింగ్, సిద్ధార్థ నాథ్‌తో భేటీ అయ్యారు. పొత్తు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై చర్చించారు. ఏపీలో 10 అసెంబ్లీ, ఆరు లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాను హైకమాండ్‌కు అందించినట్టు తెలిసింది. తిరుపతి, అనకాపల్లి, అరకు, రాజమండ్రి, నరసాపురం, విజయనగరం లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని బీజేపీ భావిస్తున్నట్టు తెలిసింది. బీజేపీ ప్రకటించే ఐదో జాబితాలో ఏపీ నుంచి ఆరుగురు లోక్‌సభ అభ్యర్థుల పేర్లు ఉండే అవకాశముంది.

వ్యయ పరిమితి దాటితే

వేటు పడాల్సిందే!

▸▸ ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చేశారు

▸▸ సీఈసీ ఎన్నికల వ్యయాల పూర్వ డీజీ పీకే దాష్ ధ్వజం

▸▸ వలంటీర్లను పెన్షన్, రేషన్‌కు దూరంగా ఉంచాలి: నిమ్మగడ్డ

▸▸ లోపభూయిష్టంగా ఓటర్ల జాబితా: వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి



రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న నిమ్మగడ్డ రమేష్‌కుమార్

విజయవాడ(గవర్నర్‌పేట), మార్చి 23: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితికి మించి అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చు చేస్తే వారిపై వేటు పడేలా కేంద్ర ఎన్నికల కమిషన్ సత్వర చర్యలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల వ్యయాల పూర్వ డైరెక్టర్ జనరల్ పీకే డాష్ పేర్కొన్నారు. 'స్వేచ్ఛాయుత ఎన్నికలు-అవినీతికి అడ్డుకట్ట'అనే అంశంపై సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ ఆధ్వర్యాన శనివారం విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి పీకే డాష్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితి కన్నా అధికంగా ఖర్చు చేసినట్లు రుజువు కావడంతో ఎన్నికల్లో గెలిచిన మధుకోడా(జార్ఖండ్), అశోక్ చౌహాన్(మహారాష్ట్ర), నరోత్తం మిశ్రా(మధ్యప్రదేశ్), ఊర్మిళ జాదెవ్‌ల సభ్యత్వాలను రద్దు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్నికల కమిషన్ పేర్కొన్న వ్యయానికి 100 రెట్లు ఖర్చు పెడుతున్నా ఏ ఒక్కరినీ తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల వ్యయాలపై సీలింగ్ లేకపోవడంతో ఎన్నికల బాండ్ల రూపంలో వేలాది కోట్ల రూపాయలు పొంది ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మారుస్తున్నారన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ కార్యదర్శి నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మాట్లాడుతూ ఏపీలో దాదాపు 3 లక్షల మంది వలంటీర్లు అధికార పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని, వీరిపై కఠిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు వలంటీర్లను పెన్షన్, రేషన్ బియ్యం లాంటి పథకాలకు దూరంగా ఉంచాలన్నారు. ప్రధాని సభలో పోలీసుల వైఫల్యం కనిపించిందని, రాజకీయ ప్రత్యర్థుల హత్యలను పోలీసు యంత్రాంగం నివారించలేకపోయిందని ఆక్షేపించారు. వీటిని కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలించాలని కోరారు. మండల, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులు ప్రవర్తనా నియమావళిని సక్రమంగా అమలు చేయాలన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ వలంటీర్లు, బూత్ లెవెల్ అధికారుల అక్రమాల ఫలితంగా ఓటర్ల జాబితా లోపభూయిష్టంగా మారిందన్నారు. అర్హత కలిగి ఓటు పొందని వారు ఏప్రిల్ 15 వరకు ఓటర్లుగా నమోదు అయ్యే అవకాశం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, ఆదాయపు పన్ను పూర్వ కమిషనర్ పి.రఘు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల ఫోన్లు ట్యాప్ చేస్తున్నారు

▸▸ డీజీపీకి వర్ల రామయ్య లేఖ

అమరావతి(ఆంధ్రజ్యోతి)విజయవాడ, మార్చి 23: 'టీడీపీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేసి వారిని వేధించేందుకు ఇంటెలిజెన్స్ విభాగం అడిషనల్ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు సిబ్బందిని నియమించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ట్యాప్ చేస్తున్న ఆయనపై చర్యలు తీసుకోవాలి' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య డీజీపీకి లేఖ రాశారు. శనివారం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి సమావేశంలో ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ విశ్వేశ్వరరావు తచ్చాడుతూ ఫేక్ ఐడీ కార్డుతో పట్టుబడ్డారని తెలిపారు. ఇంటిలిజెన్స్ విభాగం నుంచి వచ్చానని, టీడీపీ నిర్వహించే మీటింగ్ ఫీడ్‌బ్యాక్ ఇంటెలిజెన్స్‌కు అందించేందుకు వచ్చానని తెలిపారన్నారు. కానిస్టేబుల్ ఫోన్‌ను పరిశీలించగా విజయవాడ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని చిన్ని ఫోన్ ట్యాప్ చేసినట్లు తెలిసిందన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులు టీడీపీ నేతలఫోన్లు ట్యాప్ చేసేందుకు పెగాసెస్ సాఫ్ట్‌వేర్ వాడుతున్నారని అనుమానంగా ఉందన్నారు. ఆంజనేయులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

టీడీపీ, బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్: పట్టాభి

రాష్ట్రంలో కొందరు పోలీస్ ఉన్నతాధికారులు టీడీపీ, బీజేపీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొమ్మారెడ్డి పట్టాభి ఆరోపించారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్, టీడీపీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో టీడీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. 'టీడీపీ, బీజేపీ, జనసేన నేతలపై నిఘా పెట్టే బదులు డ్రగ్స్ ఎవరు తెచ్చారో పీఎస్ఆర్ ఆంజనేయులు దృష్టి పెట్టాలి. జగన్ సింగిల్ కాదు. ఆయన వెంట ఓ మాఫియా ఉంది. అందులో కొందరు పోలీస్ ఉన్నతాధికారులు ఐపీఎస్‌ల్లా కాకుండా జేపీఎస్‌ల్లా (జగన్ పోలీస్ సర్వీసెస్) వ్యవహరిస్తున్నారు' అని పట్టాభి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో ఎంపీ కేశినేని నాని పాత్ర కూడా ఉందన్నారు. కేశినేని చిన్ని మాట్లాడుతూ... 'నా ఫోన్‌నూ ట్యాపింగ్ చేస్తున్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులుతో సహా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినవారందరినీ విధుల నుంచి తప్పించాలి' అని డిమాండ్ చేశారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ జీ విశ్వేశ్వరరావు ఫొటో, ఐడీ కార్డులను మీడియాకు ప్రదర్శించారు.

సీబీఎస్ఈలో 3-6 తరగతులకు సిలబస్ మార్పు

న్యూఢిల్లీ, మార్చి 23: సీబీఎస్ఈ విద్యార్థులకు 3 నుంచి 6 తరగతుల సిలబస్‌తోపాటు పాఠ్య పుస్తకాల్లో మార్పులు చేయనున్నారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచే ఇది అమల్లోకి రానుంది. అయితే ఇతర తరగతుల సిలబస్‌లో మార్పులు ఉండవని సీబీఎస్ఈ అధికారులు వెల్లడించారు. 3 నుంచి 6 తరగతులకు నూతన సిలబస్, పాఠ్య పుస్తకాలు సిద్ధం చేస్తున్నట్లు ఎన్‌సీఈఆర్‌టీ సమాచారం ఇచ్చిందని సీబీఎస్ఈ అధికారులు తెలిపారు. 2020లో తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా పాఠశాల విద్యార్థులకు నూతన పుస్తకాలను ఎన్‌సీఈఆర్‌టీ రూపొందిస్తోంది.

అసోంలో భూముల అమ్మకాలపై ఆంక్షలు

డిస్పూర్, మార్చి 23: భిన్న మతాల వారి మధ్య భూముల క్రయవిక్రయాలు జరగకుండా తాత్కాలిక నిషేధం విధిస్తూ అస్సాం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ నిర్ణయం మూడు నెలల పాటు అమల్లో ఉండనుంది. ఈ సమయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల (ఎన్ఓసీ) జారీని నిలిపివేయనుంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎలాంటి మత ఘర్షణలు జరగకుండా నివారించడం కోసం ఈ చర్య తీసుకొంది. అత్యవసర పరిస్థితులు, శాంతి భద్రతలకు భంగం కలగదని భావించే సందర్భాల్లో రిజిస్ట్రేషన్ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ అనుమతి తీసుకొని జిల్లా కలెక్టర్లు ఎన్ఓసీలు జారీ చేయవచ్చంటూ మినహాయింపులు ఇచ్చింది.

డ్రగ్స్ దిగుమతి వెనుక జగన్

▸▸ సంధ్య ఆక్వా అధినేత 'కూనం' ప్రాణానికి హాని!

▸▸ కృష్ణదేవరాయలుపై బురదజల్లే ప్రయత్నం సిగ్గుచేటు: రఘురామరాజు



న్యూఢిల్లీ, మార్చి 23(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టులో దిగుమతైన మాదకద్రవ్యాల వెనుక సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని ఎంపీ రఘురామకృష్ణరాజు ఆరోపించారు. జగన్ మాత్రమే అంత సాహసం చేయగలడని అన్నారు. శనివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'జగన్ తీరు దొంగే... దొంగ దొంగ అని అరిచినట్టు ఉంది. టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి. జగన్మోహన్‌రెడ్డి అతని లిక్కర్ గ్యాంగ్ మద్యం ఉత్పత్తిలో ఉపయోగించే ఈస్ట్ అంత ఖరీదైంది కాదు. మద్యం ఉత్పత్తిలో ఓపీఎం, కొకైన్, గంజాయి, ఈస్ట్ వంటి పదార్థాలను కొద్ది మోతాదులో కలిపి తయారు చేస్తున్నారు. ఆ కల్తీ మద్యం తాగి ప్రజలు మందుకు బానిసైపోతున్నారు. డాగ్ స్క్వాడ్ కావాలని అడిగితేనే సంఘటనా స్థలానికి వెళ్లినట్టు ఐజీ స్థాయి అధికారి పేర్కొనడం సందేహాలను కలిగిస్తోంది. సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్ కంపెనీ యజమాని కూనం వీరభద్రరావు ప్రాణానికి ప్రమాదం పొంచి ఉంది. వీరభద్రరావుకు సీబీఐ అధికారులు తాత్కాలిక రక్షణ కల్పించాలి.' అని కోరారు.

ఎలుగుబంటి దాడిలో ఇద్దరు జీడి రైతులు మృతి

▸▸ మహిళకు తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం

వజ్రపుకొత్తూరు, మార్చి 23: శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో ముగ్గురిపై ఎలుగుబంటి దాడి చేసింది. ఈ ఘటనలో ఇద్దరు రైతులు మృతి చెందగా, ఓ మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం ఉదయం అనకాపల్లి గ్రామానికి చెందిన చీడిపల్లి లోకనాథం, అతని భార్య సావిత్రి జీడితోటలో పనులు చేసుకుంటున్నారు. ఇంతలో అక్కడ పొదల్లో ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా సావిత్రిపై దాడి చేసింది. లోకనాథం ఆమెను రక్షించేందుకు వెళ్లగా ఎలుగుబంటి అతనిపై కూడా దాడి చేసింది. సావిత్రి గట్టిగా కేకలు వేయగా పక్కతోటలో ఉన్న అప్పికొండ కూర్మారావు అక్కడికి వచ్చి లోకనాథాన్ని రక్షించేందుకు యత్నించగా ఎలుగుబంటి అతనిపైనా దాడి చేసింది. సమీప తోటల్లో ఉన్న వారు గట్టిగా కేకలు వేయడంతో అది పారిపోయింది. ఈ దాడిలో లోకనాథం (47), కూర్మారావు (49) అక్కడికక్కడే మృతి చెందగా.. తీవ్రగాయాలతో ఉన్న సావిత్రిని గ్రామస్థులు పలాస ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.

ఎల్ఏసీ వెంట స్వదేశీ యాంటీ డ్రోన్ వ్యవస్థ

న్యూఢిల్లీ, మార్చి 23: చైనా సరిహద్దు వెంట భారత సైన్యం అధునాతన యాంటీ డ్రోన్ రక్షణ వ్యవస్థను మోహరించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఏడు ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్, ఇంటర్‌డిక్షన్ వ్యవస్థల (ఐడీడీ, ఐఎస్)ను చైనాతో ఉత్తర సరిహద్దుల్లో ప్రవేశపెట్టింది. డీఆర్‌డీవో, భారత్ ఎలక్ట్రానిక్స్ ఈ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. వాహన ఆధారిత ఈ వ్యవస్థలను మార్క్-1 వేరియంట్లుగా పిలుస్తారు. 5 నుంచి 8 కిలో మీటర్ల పరిధి లోపు శత్రు డ్రోన్లను గుర్తించగలవు. తక్కువ రాడార్ క్రాస్-సెక్షన్ డ్రోన్లు లేదా మానవ రహిత వైమానిక వాహనాలను ఈ వ్యవస్థల ద్వారా గుర్తించవచ్చని భారత సైన్యానికి చెందిన అధికారి వెల్లడించారు. సాఫ్ట్, హార్డ్ కిల్స్ ఇంటిగ్రేటెడ్ అప్లికేషన్ ద్వారా శత్రు డ్రోన్లను విధ్వంసం చేయడానికి ఉపయోగపడతాయని తెలిపారు.

ఇండియాకు గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారీ

▸▸ చైనాలో గతేడాది అరెస్టు.. భారత్‌కు రప్పించిన సీబీఐ

ముంబై, న్యూఢిల్లీ, మార్చి 23: కాల్పులు, హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు వంటి తీవ్రమైన నేరాలు భారత్‌లో చేసి చైనాలో దాక్కున్న గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారీని ముంబై పోలీసులు ఎట్టకేలకు అరెస్టుచేసి స్వదేశానికి తీసుకువచ్చారు. సుభాష్ విఠల్ పూజారీ, సిద్ధార్థ శెట్టి, సిద్ధూ, సిద్ధ్, జానీ తదితర మారుపేర్లతో పూజారీ భారత్‌లో హత్యలు, దోపిడీలకు పాల్పడ్డాడు. ముంబైలో మాఫియా డాన్ల హవా బలంగా ఉన్నప్పుడు కుమార్ పిళ్లై, చోటా రాజన్ గ్యాంగ్‌ల కోసం అతడు పనిచేశాడు. అనంతర కాలంలో తన మకాం చైనాకు మార్చాడు. ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు జారీచేసిన నేపథ్యంలో గత ఏడాది చైనాలో పూజారీని అరెస్టు చేశారు. అతడిని స్వదేశం తీసుకురావడానికి అప్పటినుంచి చైనా అధికారులతో ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు సంప్రదింపులు జరుపుతున్నారు. ముంబై పోలీసులకు సాయంగా సీబీఐ అధికారులు ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్నారు.